జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 335 విశాఖపట్నం | బుధవారం 02 ఆగష్టు 2023 | 8 పేజీలు | వెల : 5.00

కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.



## ఏపీలో ట్రాయాంగిల్ ..

# ఫైట్ తప్పదా..?

విజయవాడ, :అందరూ ఊహిస్తున్నట్లు జరిగే అవకాశాలు లేవు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ వచ్చే ఎన్నికల నాటికి బీజేపీని వదిలేసి టీడీపీ తో కలుస్తారని ప్రచారం జరుగుతుంది. అయితే పవన్ బీజేపీని దూరం చేసుకునే అవకాశాలు లేవు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీని వదిలి పెట్టే ఆలోచన అయితే చేయరు. ఎందుకంటే మళ్లీ 2024 ఎన్నికల్లో బీజేపీయే కేంద్రంలో అధికారంలోకి వస్తుందన్న సర్వేలు వస్తున్నాయి. బీజేపీకి పోటీ ఇచ్చే మరో పార్టీ లేదు. కాంగ్రెస్ అన్ని రాష్ట్రాల్లో బలహీనంగా ఉంది. యూపీఏలోని పక్షాలన్నీ కలసి కట్టుగా వచ్చి కాంగ్రెస్ తో జత కట్టే పరిస్థితి కన్పించడం లేదు.. బీజేపీయే మరోసారి కేంద్రంలో అధికారంలోకి రావడం ఖాయమన్న సర్వేలు నిజమవుతాయో? లేదో? చెప్పలేం కాని, దానిని పూర్తిగా మాత్రం కొట్టి పారేయలేం. 2019 ఎన్నికల్లో పవన్ బీజేపీని విభేదించారు. దానితో కలసి పోటీ చేయడానికి కూడా ఇష్టపడలేదు. బీఎస్పీ, కమ్యునిస్టులను మాత్రమే కలుపుకుని వెళ్లారు. బీజేపీని ఒంటరిగా పోటీ చేసేలా నిర్ణయం తీసుకున్నారు. ఆ పార్టీని తూలనాడారు. కేంద్రంలో మరోసారి అధికారంలోకి రాదన్న అంచనా వేశారు. కానీ అనూహ్యంగా 2014 కంటే మెరుగైన సీట్లను బీజేపీ సాధించింది. అందుకే 2019 ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే పవన్ బీజేపీతో నేరుగా పొత్తుకు సిద్ధమయ్యారు. మోదీ చరిష్మాతో పాటు తన ఇమేజ్ కలిస్తే ఏపీలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని భావించారు.. ఇప్పుడు బీజేపీని వదిలేస్తే మరో సారి తప్పిదం చేసినట్లు అవుతుందని పవన్ భావిస్తున్నారు. ఏపీలో అధికారం వచ్చినా, రాకున్నా బీజేపీతో కయ్యానికి దిగడం పవన్ కు ఇష్టంలేదు. బీజేపీని టీడీపీని కలిపేందుకు ప్రయత్నం చేస్తున్నారు.

## ఇనార్బిట్ మాల్ తో...

# 8వేల మందికి ఉపాధి..

## విశాఖపట్నంలో ఇనార్బిట్‌మాల్‌కు జగన్ శంఖుస్థాపన



విశాఖ: ఇనార్బిట్ మాల్ తో 8,000 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభించనుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. విశాఖపట్నం కైలాసపురంలో అతిపెద్ద ఇనార్బిట్ మాల్ కు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి భూమి పూజ చేశారు. 17 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో మూడు దశల్లో కె.రహేజా గ్రూపు అభివృద్ధి చేయనున్న ఇనార్బిట్ మాల్ తొలి దశ పనులకు ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. సుమారు రూ.600 కోట్ల వ్యయంతో 6 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇనార్బిట్ మాల్ నిర్మాణం కానుంది. దీనికి అదనంగా పార్కింగ్ కోసం ఏకంగా నాలుగు లక్షల చదరపు అడుగులను అభివృద్ధి చేయనున్నారు.

ఈసందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. 2026 నాటికి దీన్ని అందుబాటులోకి తేవాలని రహేజా గ్రూపు నిర్దేశించుకుందన్నారు. 250కిపైగా అంతర్జాతీయ బ్రాండ్లకు వేదికగా మారనున్న ఈ మాల్ ద్వారా 8,000 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభించనుందన్నారు. మాల్ నిర్మాణం కోసం పోర్టు అథారిటీకి చెందిన 17 ఎకరాలను 30ఏళ్ల పాటు లీజుకు తీసుకున్నారన్నారు. రెండో దశలో ఐటీ క్యాంపస్‌ను అభివృద్ధి చేస్తారన్నారు. 3,000 మంది పనిచేసే విధంగా సుమారు 2.5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ క్యాంపస్‌ను 2027 నాటికి అందుబాటులోకి తెస్తారన్నారు. మూడో దశలో ఫోర్ స్టార్ లేదా ఫైవ్ స్టార్ హొటల్‌ను 200 గదులు, బాంకెట్ హాళ్లతో నిర్మిస్తారన్నారు. పూర్తి పర్యావరణహితంగా భవనాన్ని నిర్మించనున్నట్లు రహేజా గ్రూపు వెల్లడించిందన్నారు. ముందుగా విశాఖ విమానాశ్రయంలో ముఖ్యమంత్రికి మంత్రులు, అధికారులు ఘనస్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని, రాష్ట్ర మంత్రులు ఆదిమూలపు సురేష్ బాబు, గుడివాడ అమర్ నాథ్, టిటిడి ఛైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా పరిషత్ అధ్యక్షులు జె. సుభద్ర, ఎంపి ఎంవివి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున, శాసన మండలి సభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్ యాదవ్, వరదు కళ్యాణి, శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, గణేష్ బాబు, తిప్పల నాగిరెడ్డి, అదీప్ రాజ్, ఉమా శంకర్ గణేష్, భాగ్యలక్ష్మి, నెడ్ క్యాప్ ఛైర్మన్ కెకె రాజు, డిసిసిబి ఛైర్మన్ కోలా గురువులు, తదితరులు పాల్గొన్నారు.

# మోడీకి ప్రతిష్టాత్మక పురస్కారం..



పూణే: రాజకీయాల్లో శాశ్వాత శత్రువులు.. శాశ్వత మిత్రులు ఎవరు ఉండరు.. ఈవిషయం మరోసారి రుజువయ్యింది. ప్రధాని మోడీకి పుణేలో లోకమాన్య బాలగంగాధర్ తిలక్ అవార్డు ప్రధానోత్సవం సందర్భంగా ఆసక్తికరమైన సన్నివేశం కన్పించింది. ఈ కార్యక్రమానికి ఎన్సీపీ అధినేత శరద్ పవార్ కూడా హాజరయ్యారు. దీంతో ఇండియా కూటమిలో ఉన్న శరదపవార్ .. ఎన్డీఏ కూటమికి దగ్గరవుతున్నారా..? అన్న అనుమానాలు కూడా కలుగుతున్నాయి. అయితే, ఇది రాజకీయ కార్యక్రమం కాదని.. దీన్ని ఆ కోణంలో చూడాల్సిన అవసరం లేదని పలువురు పేర్కొంటున్నారు. ఏడేళ్ల తరువాత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) అధినేత శరద్ పవార్ ఒకే వేదికపై కన్పించారు. ఈ సందర్భంగా వేదికపై ఇద్దరు నేతలు అప్యాయంగా పలుకరించుకున్నారు. అయితే, ఈ కార్యక్రమానికి హాజరవుతున్నట్టు ముందే ప్రకటించారు శరద్‌పవార్. మహారాష్ట్ర సీఎం షిండే, డిప్యూటీ సీఎం అజిత్‌పవార్ కూడా లోకమాన్య తిలక్ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. మహారాష్ట్రలో మహా వికాస్ అఘాడి కూటమికి రూపకల్పన చేసిన శరద్‌పవార్‌కు అజిత్‌పవార్ షాకిచ్చి.. బీజేపీతో ఆయన జతకట్టిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఆయన డిప్యూటీ సీఎంగా ప్రమాణస్వీకారం చేశారు.

## మరపురాని క్షణం: ప్రధాని మోడీ..

లోకమాన్య తిలక్ జాతీయ అవార్డుతో సత్కరించడంపై ప్రధాని మోదీ మాట్లాడుతూ ఇది మరపురాని క్షణమంటూ పేర్కొన్నారు. ఈ ప్రైజ్ మనీని నమామి గంగే ప్రాజెక్టుకు విరాళంగా ఇవ్వాలని నిర్ణయించుకున్నాను. దేశంలోని 140 కోట్ల మంది ప్రజలకు ఈ అవార్డును అంకితం చేయాలనుకుంటున్నానని తెలిపారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో లోకమాన్య తిలక్ పాత్ర.. సహకారం ఎప్పటికీ ఆదర్శమని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

# మోదీ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానంపై చర్చకు తేదీల ఖరారు

న్యూఢిల్లీ : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై ప్రతిపక్ష కూటమి ఇండియా ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై ఈ నెల 8, 9, 10 తేదీల్లో చర్చ జరుగుతుంది. ఈ తీర్మానంపై మోదీ ఈ నెల 10న సమాధానం చెబుతారు. కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ సమర్పించిన అవిశ్వాస తీర్మానం నోటీసును లోక్ సభ సభాపతి ఓం బిర్లా గత నెల 26న అనుమతించిన సంగతి తెలిసిందే. మణిపూర్‌లో మే 3 నుంచి హింసాత్మక ఘర్షణలు జరుగుతున్న నేపథ్యంలో ప్రధాని మోదీ ఈ సమస్యపై పార్లమెంటులో మాట్లాడాలని ప్రతిపక్షాలు పట్టుబడుతున్నాయి. ఆయన ఈ డిమాండ్‌ను పట్టించుకోకపోవడంతో కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్, బీఆర్ఎస్ ఎంపీ నామా నాగేశ్వర రావు లోక్ సభలో అవిశ్వాస తీర్మానం నోటీసులు ఇచ్చారు. ప్రతిపక్ష ఇండియా కూటమికి ఎంపీల బలం ఉండటంతో కాంగ్రెస్ ఎంపీ ఇచ్చిన నోటీసును స్పీకర్ ఓం బిర్లా అనుమతించారు. మణిపూర్ సమస్యపై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా సమాధానం చెబుతారని ప్రభుత్వం చెప్పింది. అవిశ్వాస తీర్మానంపై చర్చ ద్వారా తాము ప్రజల మనసు గెలుస్తామని ప్రతిపక్షాలు చెప్తున్నాయి. అయితే ఈ తీర్మానం లోక్ సభలో వీగిపోయే అవకాశం ఉ



ంది. 543 మంది సభ్యులు ఉండే లోక్ సభలో ఐదు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయేకు 331 మంది ఎంపీల బలం ఉంది. ప్రతిపక్ష ఇండియా కూటమికి 141 మంది ఎంపీలు ఉన్నారు. ఈ రెండు పక్షాలకు చెందనివారు సుమారు 60 మంది ఉన్నారు.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేద్కర్

BUSSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం

వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?

మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

మాస్టర్ కీ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేద్కర్

జై పూలే | జై భీమ్ | జై బహుజన | జై భారత్

## దేవినేని ఆర్మీ లయన్ తరుపున ఆర్థిక సహాయం

విజయవాడప్రజాపాలన ప్రతినిధి: దేవినేని ఆర్మీలయన్.ఇంజనీర్. రావి



సురేష్ బాబు ఆధ్వర్యంలో కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు మండలం సింగళూరు గ్రామానికి చెందిన నందం. పెద్దిరాజులుస్వామి అను అంధుడుకి ఆర్థిక సహాయం చేసి, బ్లైండ్ పుస్తకాలుఅందజేసి ఆయన చదువుకు కావలిసిన సలహాలు, సూచనలు చేసి ఎల్వి .ప్రసాద్ హాస్పిటల్లో కంటి పరీక్షలు చేపించడం, గవర్నమెంట్ కంపిటేషన్ పరీక్షలు రాయడానికి కావలిసినవి ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సందర్భంగా రావి సురేష్ బాబు మాట్లాడుతూ 25సంవత్సరాల ప్రజా సేవ నాకు ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. ఎంతో మంది వృద్ధులకు, విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయడం,మరియు ఉమ్మడి కృష్ణా జిల్లాలోని వందల గ్రామాలలో ఉచిత మెడికల్ క్యాంపులు, మొక్కలు నాటడం, పుస్తకాలు పంపిణీమరియు సామాజిక సేవ కార్యక్రమంలు నిర్వహించి సేవ చేయడం జరిగిందిఅని తెలియజేశారు. ఈ కార్యక్రమం తుమ్మల. కిషోర్,రావి. రాజేష్,నెరు సు. శివకుమార్,గౌతమ్,నితీష్ పాల్గొన్నారు.

## ఎస్ ఎమ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా గల్లా అరుణ జన్మదిన వేడుకలు



గుంటూరు ప్రజాపాలన ప్రతినిధి: తెలుగుదేశం పార్టీ పోలీట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రి గల్లా అరుణకుమారి జన్మదిన వేడుకలు సోమవారం ఉదయం ఘనంగా నిర్వహించారు గుంటూరు తూర్పు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు ఆటోనగర్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు ఎస్ఎం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భారీ కేక్ను కట్ చేశారు ఈ సందర్భంగా టిడిపి నేత సయ్యద్ షబ్బీర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో ఆదర్శనీయ నాయకురాలు గల్లా అరుణకుమారి అని అన్నారు టిడిపి పార్టీ కార్యకర్తలు నాయకులు గల్లా అరుణకుమారిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు కార్యక్రమంలో గల్లా అరుణకుమారి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు.తెలుగు దేశం పార్టీ మైనారిటీ నాయకులు మహమ్మద్ కరీముల్లా షేక్ రఫీ అన్వర్ బాబు షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు ఎస్సై శివప్రసాద్ ల ఆధ్వర్యంలో ఘనంగా మేకల అమరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



గుర్రంపోడు:ప్రజాపాలన ప్రతినిధి: గుర్రంపోడు మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మేకల వెంకట్ రెడ్డి కుమారుడు మేకల అమరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం గుర్రంపోడు మండల కేంద్రంలోని వారి నివాసంలో జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షుడు మంచికంటి వెంకటేశ్వర్లు,ఎస్సై శివప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారిరువురు కేక్ కట్ చేసి మేకల అమరేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వజ్జ రామేశ్వరి ధనుంజయ, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు గజ్జెల చెన్నారెడ్డి,మాజీ ఎంపీపీ సామల బొజ్జయ్య,సర్పంచులు వడిత్య రజిత నాగరాజు నాయక్,చాడ చక్రవర్తి,జక్కల భాస్కర్,పోలె రాములమ్మ రామచంద్రం,బద్రి యాదయ్య,విజయ బాల్రెడ్డి, ముత్తమ్మ యాదయ్య,దస్రు నాయక్,మండల బీఆర్ఎస్ నాయకులు మంచికంటి ప్రసాద్, రేపాక పుల్లయ్య,కామళ్ల రాములు, పోలె చక్రవర్తి,బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు మర్ల రమేష్ యాదవ్,సయ్యద్ బాబా, మేడి లింగయ్య,వెలుగు శంకర్,గోవర్ధనా చారి,కుందారపు యాదగిరి,జాల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.


## 12 వ డివిజన్ ను గుంటూరులోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతా:12 వడివిజన్ కార్పొరేటర్ చిస్తీ



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: 12 వ డివిజన్ లో సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నట్లు 12 వ డివిజన్ కార్పొరేటర్ షేక్ ఖజమోహిద్దిన్ చిస్టి అన్నారు. సోమవారం ఉదయం డివిజన్లో పలు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు సందర్భంగా స్థానికుల నుండి సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఆనంతరం చిస్టీ మాట్లాడుతూ నగర మేయర్ కాబట్టి మనోహర్ నాయుడు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మహమ్మద్ ముస్తఫా లా సహాయ సహకారాలతో డివిజన్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తున్నామని అన్నారు దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తుందన్నారు డివిజన్లో నిత్యం పర్యటనలు చేస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ వాటిని పరిష్కరించడం నిరంతర ప్రక్రియగా పెట్టుకున్నట్లు ఆయన చెప్పారు 12వ డివిజన్ ను గుంటూరు నగరంలోని ఆదర్శంగా తీర్చిదిద్దేనందుకు చేస్తున్నారు ఆయన అన్నారు

## విజయవంతంగా చంద్రుని కక్ష్యలో కి ప్రవేశించిన చంద్రయాన్ 3 వ్యోమ నౌక

**చంద్రయాన్ 3 విజయ వంతంగా వెలుతుండడం తో ఆనందం లో భారత ఇస్రో శాస్త్ర వేత్తలు**




నెల్లూరు, ప్రజా పాలన ప్రతినిధి:చంద్రయాన్ 3 ప్రయోగంలో మరో కీలక ఘట్టం విజయవంతమైంది, చంద్రుడి కక్ష్య లోకి చంద్రయాన్ 3 ప్రవేశించింది, ఉపగ్రహంలోని ఇంధనాన్ని 28 నుంచి 31 నిమిషాల పాటు మండించి లూనార్ ఆర్బిట్లోకి శాస్త్రవేత్తలు పంపించారు, చంద్రుని కక్షలోకి చంద్రయాన్ 3 చేరుకోవడంతో ఇస్రో శాస్త్రవేత్తల్లో ఆనందం చోటు చేసుకుంది భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ గత నెల 14వ తేదీన చంద్రయాన్ 3 ని విజయవంతంగా ప్రయోగించింది, చంద్రయాన్ 3 ఉపగ్రహాన్ని నిర్దేశిత కక్షలోకి ఎల్విఎం 3 ఎం4 రాకెట్ ద్వారా ప్రవేశపెట్టింది, చంద్రుని దక్షిణ ధ్రువం వైపు ఎవరూ చూడని నిగూఢ రహస్యాలు చేదించే చంద్రయాన్ 3 ప్రయోగాన్ని ఇస్రో శాస్త్రవేత్తలు చేపట్టారు, శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ ఈ ప్రయోగానికి వేదిక అయింది, చంద్రయాన్ 3 రాకెట్ ద్వారా 3,900 కిలోల బరువున్న చంద్రయాన్ 3 ను రోదసి లోకి పంపారు, రాకెట్ నుంచి విడిపోయాక వ్యోమ నౌకను భూ కక్ష్య నుంచి చంద్రుని కక్ష్య వరకు మోసుకెళ్ళే ప్రొపొషన్, మ్యాడ్యూల్ అక్కడి నుంచి చంద్రునిపై దిగిన తర్వాత పరిశోధనలు చేసేందుకు విక్రం ల్యాండర్, చంద్రునిపై దిగిన తర్వాత పరిశోధనలు చేసేందుకు ప్రగ్యాన్ రోవర్ ఉన్నాయి, ఈ వ్యోమ నౌక 40 రోజులు ప్రయాణించి ఆగస్టు 23వ తేదీ లేదా 24 వ తేదీ చంద్రునిపై దిగనుంది.

## ప్రజలకు మేలు చేయడమే "సుపరిపాలన": సి.ఆర్ . మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు




కడప జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: ప్రజలకు మేలు చేయడమే "సుపరిపాలన" అని సి.ఆర్ . మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు అన్నారు. కడప జిల్లా ప్రొద్దుటూర్ లో వై.ఎస్. ఆర్ ఇంటలెక్ట్యువల్ ఫోరం ఆధ్వర్యంలో "సుపరిపాలన దిశగా ఆంధ్ర ప్రదేశ్ రూపాంతరం" అంశంపై స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదల కోసం పనిచేసే ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి మాత్రమేనని ఆయన అన్నారు. ప్రజలకు అవసరమైన సేవలు సత్వరమే వారి ఇంటివద్దనే అందించడం సుపరిపాలనే అన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలద్వారా వాలంటీర్ల వ్యవస్థను వినియోగించడం అన్ని సేవలు అందించడం విజయవంతంగా ప్రభుత్వం చేయగలుగుతోందనిఆయన అన్నారు. ఈ వ్యవస్థ ద్వారా మరొక 50 వేల వ్యవస్థలు యేర్పాటైన సంగతిని అందరూ గుర్తించాలని కోరారు. వాటిద్వారా రైతులకు, ప్రజలకు మరిన్ని సేవలు అందుబాటులోకి వస్తున్నాయని ఆయన అన్నారు. ఇంతటి ప్రతిష్టాత్మక వ్యవస్థలను కించపరచడమంటే ప్రజాగ్రహానికి గురి అవడమేనని ఆయన అన్నారు. ప్రభుత్వానికి అప్రతిష్టతను ఆపాదించడం ఒక కుట్రగా ఆయన అభివర్ణించారు. తమ మేనిఫెస్టో లో ప్రజలకిచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చి, వై.ఎస్.రాజశేఖర రెడ్డి కంటే మిన్నగా జగన్ మోహనరెడ్డి పరిపాలన వుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మున్సిపల్ ఛైర్ పర్సన్ భీమునిపల్లె లక్ష్మీదేవి, వై.ఎస్.ఆర్ ఇంటలెక్ట్యువల్ ఫోరం అధ్యక్షులు శాంతమూర్తి, కన్వీనర్ కె. చిన్నపరెడ్డి, పద్మశాలీయ కార్పొరేషన్ ఛైర్ పర్సన్ జింకల విజయలక్ష్మి, అధికార భాషా సంఘం సభ్యులు డా. తవ్వా వెంకటయ్య తదితర్లు పాల్గొన్నారు.

## పారిశుధ్ధ్య సేవలకు సలాం



నెల్లూరు, ప్రజా పాలన ప్రతినిధి ఆగస్టు 1 : నెల్లూరు బారాషహీద్ దర్గాలో ఐదు రోజులపాటు జరిగిన రొట్టెల పండుగలో నగరపాలక సంస్థ పారిశుధ్య కార్మికుల కష్టానికి ప్రతి ఒక్కరూ సలాం కొట్టాల్సిందే. దర్గా చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి పరిశుభ్రతకు పెద్దపీట వేశారు. అడుగడుగునా స్వచ్ఛభారత్ స్ఫూర్తితో పారిశుధ్య కార్మికులు అహర్నిశలు శ్రమించి లక్షలాది మంది భక్తులకు ఏ చిన్నపాటి ఇబ్బంది లేకుండా స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడంలో భాగస్వామ్యులయ్యారు.పారిశుధ్య విభాగానికి ఇన్చార్జిగా మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి వెంకటరమణ ఆధ్వర్యంలో దర్గా ప్రాంగణాన్ని ఏడు జోన్లుగా విభజించగా 4908 మంది పారిశుధ్య పనులకు మూడు షిఫ్ట్ లలో పనిచేశారు. దర్గా లో ఏ రోడ్డు చూసినా పరిశుభ్రంగా కనిపించాయి. అలాగే వందలాదిమంది పార్కింగ్ స్థలాల్లో విధులు నిర్వహించారు. దర్గా ఆవరణములో ఎప్పటికప్పుడు చెత్త తొలగించడానికి 18 వాహనాలు నిరంతరం పనిచేసాయి. మరుగుదొడ్ల వద్ద ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేందుకు వ్యర్థాలను సెప్టిక్ ట్యాంక్ వాహనాల ద్వారా తరలించారు. స్నానపు గదులు, సామూహిక మరుగుదొడ్లు, ఘాట్ పరిసర ప్రాంతాలను అనునిత్యం బ్లీచింగ్, ఫినాయిల్ చల్లుతూ పరిశుభ్రంగా ఉండేలా కార్మికులు చురుగ్గా పనిచేశారు. దర్గాకు విచ్చేసిన వివిధ ప్రాంతాల భక్తులు పారిశుధ్య కార్మికుల శ్రమకు సలాం చేశారు.రొట్టెల పండుగలో పారిశుధ్యం పై జిల్లా కలెక్టర్ హరి నారాయణన్, మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ ప్రతిరోజూ దర్గా పరిసరాలను పరిశీలిస్తూ పారిశుధ్యం, ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేయడం సత్ఫలితాలను ఇచ్చింది. ఏదో మొక్కుబడిగా కాకుండా ప్రత్యేక శ్రద్ధతో అన్ని ఏర్పాట్లను నిశితంగా పరిశీలించి, భక్తుల సంతృప్తే ప్రధాన లక్ష్యంగా అధికారులు పనిచేశారు. పబ్లిక్ హెల్త్ ఎస్ఈ సంపత్, టౌన్ ప్లానింగ్ అధికారి దేవికా రాణి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి నిర్మలాదేవి, జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత, కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు ఎంతో కృషి చేశారు.టౌన్ ప్లానింగ్ విభాగం ఆధ్వర్యంలో అన్ని రకాల సైన్ బోర్డులు ఏర్పాటు, దర్గా వద్ద అంతర్గత ఏర్పాట్లు, రూట్ మ్యాప్ లు ఏర్పాటు చేయడంతో భక్తులు సులభంగా దర్గా లో వివిధ మార్గాలకు చేరుకున్నారు. గతంలో దర్గాకు వచ్చిన భక్తులు ఈసారి అధికారులు చేసిన ఏర్పాట్ల పట్ల, పారిశుధ్య సేవల పట్ల పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తం చేశారు.

## కృష్ణ లంక మరియు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లను ఆకస్మిక తనిఖీ చేసిన డి.సి.పి.విశాల్ గున్ని



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: పోలీస్ స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్, వివిధ క్రైమ్ రికార్డ్స్ లను పరిశీలించి ఎస్.హెచ్.ఓ.లకు తగు సూచనలు అందించాలని ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గారి ఆదేశాల మేరకు ఈ రోజు ది.01.08.2023వ తేదీన డి.సి.పి. విశాల్ గున్ని ఐ.పి.ఎస్. దక్షిణ డివిజన్ పరిదిలోని కృష్ణ లంక మరియు పశ్చిమ డివిజన్ పరిదిలోని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.డి.సి.పి. విశాల్ గున్ని ఐ.పి.ఎస్. కృష్ణ లంక మరియు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లను ఆకస్మికంగా తనిఖీ చేసి, పోలీస్ స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్, %ఖీ×=% ఇండెక్స్, వివిధ క్రైమ్ రికార్డ్స్ లను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను, స్టేషన్ లో సీజ్ చేయబడిన వాహనాలను, లాకప్ గదులను మరియు కంప్యూటర్ గదులను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు మరియు సలహాలను ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా డి.సి.పి. శ్రీ విశాల్ గున్ని ఐ.పి.ఎస్. ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులు మరియు సిబ్బందితో మాట్లాడుతూ ..... స్టేషన్ ల పరిది లో పెండింగ్ కేసులను తగ్గించాలి అని, బీట్స్ బాగా పెంచి స్టేషన్ పరిధిలో జరిగే నేరాలపై దృష్టి సారించాలని, అక్రమ రవాణా మరియు అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారించి నిఘా పెంచి వాటి పూర్తిస్థాయి నియంత్రణ చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాదగా వ్యవహరిస్తూ, వారి యొక్క చట్టపరమైన సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని, స్పందన పిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని తెలియజేశారు. నిర్మానుష ప్రదేశాలు మరియు పరిసర ప్రాంతాలలో తిరుగు అనుమానస్పద వ్యక్తులపై, గంజాయి విక్రయ మరియు చెడు నడత కలిగిన వ్యక్తుల కదలికలపై గట్టి నిఘా ఏర్పాటు చెయ్యాలని, నగరంలో గంజాయి అక్రమ రవాణాపై పటిష్టమైన నిఘాతో అత్యధిక కేసులు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేయడం జరిగిందని, ఇంకా పటిష్టంగా నిఘా ఏర్పాటు చేసి ఎక్కడా గంజాయి ఇతర మత్తుపదార్థాల లేకుండా కట్టడి చేయాలని, ఎన్.టి.ఆర్ జిల్లా నగరాన్ని గంజాయి రహిత నగరంగా చేయాలని పలు సూచనలు మరియు సలహాలు అందించారు. అనంతరం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని పవిత్ర సంఘమంను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో డి.సి.పి.విశాల్ గున్ని ఐ.పి.ఎస్. తో పాటు దక్షిణ డివిజన్ ఏ.సి.పి డా.బి.రవికిరణ్ ఇన్స్పెక్టర్లు పి.శ్రీను ఎం.దుర్గారావు ఎస్.ఐ.లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కోడికత్తి కేసు.. విజయవాడ నుండి విశాఖపట్నంకు బదిలీ



విజయవాడ : ప్రజాపాలన ప్రతినిధి: ప్రస్తుత ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై గత ఎన్నికల సమయంలో జరిగిన కోడి కత్తి దాడి విచారణపై విజయవాడ ఎన్ఐఏ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఇవాళ విచారణ జరిపిన న్యాయస్థానం ఈ కేసును విశాఖపట్నం ఎన్ఐఏ కోర్టుకు బదిలీ చేసింది. ఈ మేరకు విజయవాడ కోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణను ఆగస్ట్ 8కి వాయిదా వేసింది. తదుపరి విచారణ మొత్తం ఇక విశాఖ ఎన్ఐఏ కోర్టులో సాగనుంది. విజయవాడ కోర్టు నిర్ణయంపై నిందితుడు శ్రీనివాసరావు తరపు న్యాయవాది గగన సింధు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేసులో 80 శాతం వాదనలు పూర్తైన తరువాత మరో ప్రాంతానికి బదిలీ చేయడం దారుణమన్నారు. అయితే ఈ కేసును తేలిగ్గా వదిలేసేదే లేదు.. ఎక్కడైనా తమ వాదనలు పూర్తిస్థాయిలో వినిపిస్తామన్నారు. కేసు కొలిక్కి రావాలంటే ఖచ్చితంగా జగన్ మోహన్ రెడ్డి కోర్టుకు వచ్చి సాక్ష్యం చెప్పాలని న్యాయవాది సింధు అభిప్రాయపడ్డారు.

## 31 వ వార్డులో 20 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు కు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి




పల్నాడు జిల్లా నరసరావుపేట. ఆగస్టు 1 ప్రజాపాలన ప్రతినిధి: నరసరావుపేట పట్టణంలోని 31వ వార్డులోని పెద్ద చెరువు మహాలక్ష్మి నగర్ నందు సీ.సీ రోడ్లులు, కల్వర్టుల కోరకు 20 లక్షలుతో భూమి పూజ నిర్వహించిన నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి .మంగళవారం నరసరావుపేట పట్టణంలోని 31వ వార్డుల్లోని మహాలక్ష్మి నగర్ లో నందు సీసీ రోడ్లులు, కల్వర్టుల, వాటర్ లైన్లు కోరకు 20.00 లక్షలుతో గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదగా పార్టీ నేతలతో మరియు మున్సిపల్ సిబ్బందితో కలిసి వార్డుల్లోని సైడ్ డ్రైనేజీలు, కల్వర్టుల పలు శంకుస్థాపన కార్యక్రమములు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ వార్డు ఇంచార్జ్ లు మునిసిపల్ సిబ్బంది మరియు వార్డు సచివాలయ సిబ్బంది పలువురు అధికారులు పాల్గొన్నారు.

## వైయస్ పాలెంలో వైయస్సార్ కంటి వెలుగు



నరసాపురం, ఆగస్టు 1 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురం మండలం యర్రంశెట్టివారిపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం వైయస్సార్ కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ యర్రంశెట్టి నాగ ముత్యమాంబ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైయస్సార్ కంటి వెలుగు వైద్య శిబిరంలో 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 70 మంది వృద్ధులకు నేత్ర పరీక్షలు నిర్వహించగా 25 మందిని కంటి శస్త్ర చికిత్సల నిమిత్తం ఎంపిక చేశారు. కంటికి సంబంధించిన కాంటాక్ట్ ఆపరేషన్లను ప్రభుత్వం తరఫున ఉచితంగా చేయనున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నాగ ముత్యమాంబ మాట్లాడుతూ వయసు పైబడిన వృద్ధులకు కంటి చూపు చాలా అవసరమని కంటి ఆపరేషన్లు ప్రభుత్వం ఉచితంగా చేయించడం వారికి చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. డాక్టర్ నాగ శివఈశ్వరి వృద్ధులకు కంటిపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ యర్రంశెట్టి త్రినాధ వెంకట నరసింహారావు (బాబులు), ఉప సర్పంచ్ తెలగంశెట్టి శ్రీదేవి వాసు, సెక్రటరీ కె రఘురాం, ఏఎన్ఎం రత్నమాల, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మహాశక్తి చైతన్య రథ యాత్ర: జ్యోతుల నెహ్రూ



గోకవరం ఆగస్టు 1 ప్రజా పాలన: టిడిపి తోనే అన్ని వర్గాలకు భవిష్యత్తుకి గ్యారంటీ మహిళల సంక్షేమం జరుగుతుందని గోకవరం మండలం తిరుమలయపాలెం మహాశక్తి చైతన్య రథయాత్రలో రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అన్నారు. మహాశక్తి చైతన్య రథయాత్ర లో భాగంగా తిరుమలాయపాలెం గ్రామంలో మహిళలు ఇంటింటికి తిరుగుతూ భవిష్యత్తుకి గ్యారంటీ రాజమండ్రి మహానాడు వేదికగా ప్రకటించిన మహాశక్తి మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ మహిళల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తూ మహాశక్తి పథకాన్ని రూపొందించడం జరిగిందని ఆడబిడ్డ నిధి ద్వారా నెలకు 1500 రూపాయలు, తల్లికి వందనం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి సంవత్సరానికి 15 వేల రూపాయలు, కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తూ, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం అందించడమే లక్ష్యంగా మహాశక్తి పథకాన్ని రూపొందించడం జరిగింది . మహిళలందరూ తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇచ్చి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మంగ రౌతు రామకృష్ణ, అడపా భరత్, ఉంగరాల రాము, కొత్త కొండబాబు, పురం శెట్టి శివాజీ,సాలపు నలమహారాజు ఈది అశోక్, గునిపే భరత్, ఉంగరాల గణేష్, ఎస్ బాబు,గళ్ళ రాము, నాగం వెంకటపతి,మండిగ బాలాజీ, పిట్ట అరుణ్,మండిగ గంగాధర్, కోన శివ .మింది నరేంద్ర, కోట సత్యవతి, నకిరెడ్డి సూర్యవతి,గుమ్మల్ల అనంతలక్ష్మి, ఎల్లాటి అమ్మాజీ, పోలినాటి ధర్మానందకుమారి, గెద్దాడ సత్యవేణి, గుండుపల్లి సుజాత, గొల్లవిల్లి శ్రీదేవి రాపాక లక్ష్మి, చెక్కా మరియా,తిప్పన సత్యవతి, పురం శెట్టి వెంకటలక్ష్మి,వాకాడ గని లక్ష్మి, ఉండమట్ల అరుణ,వల్లేపల్లి పోలవేణి తదితరులు పాల్గొన్నారు.

## 3న మన్యం బంద్.. ఆదివాసీ జేఏసీ పిలుపు



రాజవొమ్మంగి(అల్లూరి) : ఆదివాసీ, గిరిజన సంఘాల సంయుక్తంగా ఆగసు 3న మన్యం బంద్‌కు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆదివాసి జేఏసీ కార్యాలయం వద్ద మంగళవారం జరిగిన సమావేశంలో జేఏసీ కన్వీనర్ వంతు బాలకృష్ణ మాట్లాడుతూ.. ఆదివాసీ, గిరిజన సంఘాల సంయుక్త పిలుపులో భాగంగా ఆగస్టు 3న బంద్ నిర్వహిస్తున్నామని తెలిపారు. మణిపూర్‌లో ఇటీవల జరిగిన మారణ హోమం ఆపాలని, బీరెన్ సింగ్ ప్రభుత్వం రద్దు చేయాలని, అటవీ హక్కుల చట్టం యధావిధిగా అమలు చేయాలని, గిరిజన సాగులో ఉన్న కొండపోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, పోలవరం ప్రాజెక్టు నిర్వాసిత సమస్యలు పరిష్కరించాలని, జీవో నెంబర్ 3 అమలు పటిష్టంగా అమలు చేయాలని తదితర అంశాలపై మన్యం బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బంద్‌కు సహకరించి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# ఇంకొల్లులో ఉచిత మల్టీ స్పెషాలిటీ వైద్య శిబిరం

**తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి**

**ఏలూరి ట్రస్ట్, రమేష్ హాస్పటల్ ఆధ్వర్యంలో మెగా క్యాంప్**

**ఈ నెల 6న జరుగనున్న ఈ క్యాంపుకు రానున్న ప్రముఖ వైద్యులు**

**ప్రజలందరూ సదవకాశాన్ని వినియోగించుకోండి**



పర్చూరు, ఆగస్టు 01, ప్రజాపాలన : ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించాలనే లక్ష్యంతో, ఇంకొల్లు జడ్పీ హైస్కూల్ నందు ఏలూరి ట్రస్ట్ ఆధ్వర్యంలో, రమేష్ హాస్పిటల్ సౌజన్యంతో, ఈ నెల 6 వ తేదీన ఆదివారం ఉదయం10 గంటల నుండి, సాయంత్రం 4 గంటల వరకు, ఉచిత మల్టీ స్పెషాలిటీ వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు, తెలుగుదేశంపార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరా వు తెలిపా రు. సామాజిక బాధ్యతగా, ప్రజలకు సేవ చేసేందుకు, గుంటూరు రమేష్ హాస్పిటల్స్ ప్రముఖ వైద్యులు ఈ క్యాంపు లో పాల్గొంటా రని తెలిపారు. నియోజకవర్గవ్యాప్తంగా ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ క్యాంపులో కార్డియాలజీ, న్యూరా లజి, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, యూరాలాజి, పల్మనాలజి, ఆర్థోపెడిక్, జనరల్ మెడిసిన్, వైద్యులు పాల్గొని, పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ క్యాంపులో ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ జగదీష్ పాల్గొంటారని, సేవే పరమావధిగా,ఏలూరి ట్రస్ట్ ఆధ్వర్యంలో, గత 15 ఏళ్లుగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, కంటి ఆపరేషన్లు, మోకాళ్ళ ఆపరేష న్లు, క్యాన్సర్, మెడికల్ క్యాంపు లు నిర్వహిస్తున్నామన్నారు.

రానున్న ప్రముఖ వైద్యులు -- ఇంకొల్లు మెగా వైద్య శిబిరంలో కార్డియాలజీ డా.సందీప్, ఆర్థో- డా.గూడారు జగదీష్, పల్మోనాలజీ-డా.బాల భాస్కర్ రావు, యూరాలజీ-డా.శుబిత్, గ్యాస్ట్రో-డా.లోకేష్,గైనిక్-డా.ఖైరున్నీసా, పీడియాట్రిక్- డా.శ్రీలక్ష్మి,ఇన్ఫెక్షియస్ డిసీజ్-డా. నీరన్ లతో పాటు వైద్య సిబ్బంది సేవలందిస్తారని తెలిపారు.

సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు.- - రమేష్ హాస్పిటల్స్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్. మమత రాయపాటి మాట్లాడుతూ, సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులో లేని ప్రాంతాలలో, ఉచితంగా వైద్య పరీక్షలు, నిపుణులైన వైద్యులతో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామ ని తెలిపారు. ఇప్పటి వరకు 1200కు పైగా ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించామన్నారు. పర్చూరు నియోజకవర్గం తో పాటు, పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రమేష్ హాస్పిటల్స్ బిజినెస్ హెడ్ డాక్టర్.కార్తీక్ చౌదరి ప్రత్యేక అంటు వ్యాధుల వైద్య నిపుణులు ఈ వైద్య శిబిరం నందు పాల్గొని, కొన్ని ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. అందరికీ సూపర్ స్పెషాలిటీ అందుబా టులో వైద్యం అందించాలనే,రమేష్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్.పోతినేని రమేష్‌బాబు సంకల్పంతో రమేష్ హాస్పిటల్స్"ఆరోగ్య భాగ్యం పథకం"ద్వారా ప్రత్యేకమైన రాయితీలతో, ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ముందుగా పేరు నమోదు చేసుకోవడానికి, ఫోన్ నంబర్ 7036666706 ను సంప్రదించ వచ్చున్నారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో ఓటు వెరిఫికేషన్ జరుగుతుందని గ్రామంలోని ప్రతి ఒక్కరూ మీ యొక్క ఓటు హక్కు ఉందో లేదో సరి చూసుకోవాలని కాట్రావులపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచి ముసిరెడ్డి నాగేశ్వరరావు తెలిపారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేయించుకోవాలన్నారు. కాట్రావులపల్లి గ్రామంలో ఆగస్టు 21వ తేదీ వరకు ఓట్ల జాబితా వెరిఫికేషన్ జరుగుతుందన్నారు. గ్రామంలో 9 బూత్లు ఉన్నాయని వీటి పరిధిలో బూత్ లెవెల్ ఆఫీసర్ (%దీూా%) గ్రామంలోని మీ ఇంటికి వచ్చి ఓటు వెరిఫికేషన్ చేయడం జరుగుతుందన్నారు.అయితే మీ ఇంటిలో ఒకరి ఓటు ఒక వార్డు లోనూ, ఇంకొకరి ఓటు వేరే వార్డులో ఉంటే మీ వద్దకు వచ్చే బిఎల్ఓ గారికి చెప్పి సరి చేయించుకోవాలని తెలిపారు. అదేవిధంగా మన ఇంటి నెంబర్ పై ఏదైనా ఇంకొక ఓటు ఉంటే బి ఎల్ ఓ అడగడం జరుగుతుందన్నారు. అది మనకు సంబంధించినది అయితే మనది అని చెప్పాలన్నారు. లేకపోతే దొంగోటుగా పరిగణంలో తీసుకుని తొలగించడం జరుగుతుందన్నారు. మరి ముఖ్యంగా ప్రతి ఇంటిలో 18 సంవత్సరాలు నిండిన వారు ఉంటే బిఎల్ఓ తో చెప్పి ఓటు హక్కు నమోదు చేయించుకోవాలని కోరారు. కొత్త ఓటు హక్కు నమోదు కోసం పదవ తరగతి సర్టిఫికెట్, లేదా జనన ధ్రువపత్రం, లేదా ఆధార్ కార్డు జిరాక్స్ ఇవ్వాలని తెలిపారు. ఓటు చాలా విలువైనదని ఈ అవకాశం ఆగస్టు 21 వరకు మాత్రమే ఉంటుందని కాబట్టి జగ్గంపేట మండలం, కాట్రావులపల్లి గ్రామంలోని ప్రజలందరూ గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని ముసిరెడ్డి నాగేశ్వరరావు కోరారు.

## దేశ నాయకుల చిత్రపటాలపై ఫ్లెక్సీలను తొలగించండి



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.గత ప్రభుత్వంలో కాకినాడ జిల్లా, జగ్గంపేట ఫ్లై ఓవర్ బ్రిడ్జి కు ఇరువైపులా దేశ నాయకుల చిత్రపటాలను, దేశ సంస్కృతి సాంప్రదాయాలను తెలియపరిచే చిహ్నాలను పెయింటింగ్ ల ద్వారా ఏర్పాటు చేశారు. అయితే ఈ చిత్రపటాలపై రాజకీయ నాయకులు శుభాకాంక్షలు తెలియజేసే ఫ్లెక్సీలు, చిత్ర పరిశ్రమకు చెందిన సినీ హీరోల తమ అభిమానులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు వేయడం ఎంతవరకు సమంజసమని ఆర్ఎస్ఎస్ కార్యకర్త రాపాక వెంకట దుర్గాప్రసాద్ అన్నారు. మన దేశ సంస్కృతిని, సాంప్రదాయాలను కాపాడవలసిన నాయకులే ఇటువంటి చర్యలకు పాల్పడితే ఎలా అని ప్రశ్నించారు. ఈ సంఘటన నన్ను బాధించిందని ఆయన వాపోయారు. ఈ అంశంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని తక్షణం అధికారులు స్పందించి ఫ్లై ఓవర్కు అటు ఇటు ఉన్న ఫ్లెక్సీలను తొలగించాలని కోరారు.

జై భీమ్
బహుజన రాజ్యాధికారం రావాలని
59 కులాల్లో ఉన్న నాయకులు
పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితికి
మద్దతు ఇస్తున్నారు
శివ భాగ్య రావు బహుజన్,IRS-vrs
నేషనల్ కన్వీనర్
పూలే అంబేడ్కర్ రాజ్యాధికారం సమితి
జై పూలే జై భీమ్ జై బహుజన్ జై భారత్

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
బుధవారం 02, ఆగష్టు 2023

# విశాఖ స్టీల్ 900 రోజుల పోరాటం - విలువైన పాఠాలు

అదానీకి విశాఖ స్టీల్‌ను కట్టబెడితే నేడు వున్న ఉద్యోగాలు కూడా ఊడిపోతాయి. అతి ఆధునీకరణ, రోబోట్లను ఉత్పత్తిలో ఉపయోగిస్తారు. మనుషులు లేకుండా సెన్సార్లలో వాహనాలు నడుపుతారు. అందుకే ప్రైవేట్ అంటే ప్రమాదం. ప్రైవేట్ వారు ఎవరైనా లాభాల కోసమే కంపెనీలు నడుపుతారు. ప్రభుత్వ రంగంలాగా వీరికి ప్రజల పట్ల బాధ్యత ఉండదు. రిజర్వేషన్లు వుండవు. బిజెపి నూతన రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి ప్రభుత్వ రంగాన్ని అమ్మడం మా విధానం అంటూనే 'విశాఖ స్టీల్ ఎక్కడికీ పోదు' అని వాదిస్తున్నారు. అమ్మితే విదేశీ కంపెనీ చేతిలోకి వెళ్తుందని తెలియదా? విదేశీ కంపెనీలకు అమ్మడమేనా బిజెపి, ఆర్.ఎస్.ఎస్ దేశభక్తి? అందుకే 'ప్రైవేట్‌కు విశాఖ స్టీల్‌ను అమ్మం' అని ప్రకటించే వరకూ ఈ పోరాటం కొనసాగుతుంది. కేంద్ర బిజెపి ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను నూరు శాతం అమ్మాలని 27-01-21న నిర్ణయించింది. ఆనాడు గుర్తింపులో వున్న సిఐటియు యూనియన్ అన్ని కార్మిక సంఘాలు, కాంట్రాక్టు కార్మిక సంఘాలు, ఆఫీసర్స్ అసోసియేషన్‌ను కలుపుకొని 'విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ'ని ఏర్పాటు చేసింది. పోరాట కమిటీ ఆధ్వర్యంలో 900 రోజుల నిరంతర పోరాట ఫలితంగానే నేటికీ ఒక్క శాతం వాటాలు అయినా అమ్మకుండా అడ్డుకోగలిగాం. ఒకసారి రెండు రోజుల సమ్మె, రెండుసార్లు ఒకరోజు సమ్మెలు, రెండుసార్లు రాష్ట్రవ్యాప్తంగా రాస్తారోకోలు నిర్వహించి శాంతియుతంగా 900 రోజుల పోరాటాన్ని విజయవంతం చేశాం. ఐక్య పోరాటం ద్వారానే విశాఖ స్టీల్‌ను అమ్మకుండా అడ్డుకోగలమని రుజువు చేశాం. పోరాట కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజల మద్దతు కూడగట్టాం. బిజెపి మినహా అన్ని రాజకీయ పార్టీల సభ నిర్వహించాం. జాతీయ ట్రేడ్ యూనియన్ నాయకులను రప్పించి కార్మికులను చైతన్యపరిచాం. ఢిల్లీ చుట్టుపక్కల రాష్ట్రాల్లో చారిత్రాత్మక పోరాటం జరుపుతున్న 'సంయుక్త కిసాన్ మోర్చా' ముఖ్య నాయకులతో విశాఖ బీచ్‌లో 'కార్మిక-కర్షక శంఖారావం' నిర్వహించాం. ప్రతి సభలోను 20 వేల మందికి తక్కువ కాకుండా కార్మికులు, ప్రజలు పాల్గొన్నారు. పది వేల మందితో 10 కి.మీల మానవహారం, స్టీల్‌ప్లాంట్ ఎడ్మిన్ల ముట్టడులు, విద్యార్థుల 5 కి.మీ వాకింగ్, మహిళల దీక్షలు, ర్యాలీలు వంటివి జరిపారు. ఢిల్లీలో జరిగిన రెండు రోజుల ధర్నాలో దేశంలోని అన్ని ప్రతిపక్ష పార్టీలు పాల్గొని విశాఖ స్టీల్ పోరాటానికి మద్దతు పలకడం విశేషం. స్థానిక పోరాటాలు ఇంకా అనేకం జరిగాయి. అన్నింటిని మించి 900 రోజులు విశాఖ స్టీల్‌ప్లాంట్ మెయిన్ గేట్ వద్ద, విశాఖ నగరం నడిబొడ్డున గాంధీ విగ్రహం వద్ద నిరాహార దీక్షలు...కోవిడ్ కాలమైనా, ఎండైనా, వానైనా జరపడం ఒక చారిత్రాత్మక విశేషం. అందుకే 30.7.23న వడ్డే శోభనాద్రీశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్మిక-కర్షక రాష్ట్ర సదస్సులో జాతీయ నాయకులు హన్నన్ మొల్లా, మేధా పాట్కర్, వెంకట్ సహా జాతీయ రైతు నాయకులంతా విశాఖ స్టీల్ పోరాటాన్ని కొనియాడారు. రాష్ట్రంలోని అధికార వై.ఎస్.ఆర్ కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్ష పార్టీలకు 25 మంది పార్లమెంట్ సభ్యులున్నారు. ఇద్దరూ కలిసి విశాఖ స్టీల్‌కు స్వంత గనులు ఎందుకు ఇవ్వరూ అని ఒక్కరోజైనా పార్లమెంట్‌ను స్థంభింపచేశారా? అదే చేసి వుంటే కేంద్ర బిజెపి ప్రభుత్వం విశాఖ స్టీల్ అమ్మకాన్ని ఎప్పుడో ఆపి వుండేది. జనసేన పార్టీ రెండుసార్లు భారీ సభలు పెట్టింది. కానీ కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసింది లేదు. పోరాట కమిటీ నిర్ణయించిన కార్యక్రమాలకు రాజకీయ పార్టీల మద్దతు కోరాం. సిపియం, సిపిఐ, వామపక్షాలు మాత్రం ఆది నుంచి ప్రైవేటీకరణకు వ్యతిరేకం. రాష్ట్ర ప్రజల్లో స్టీల్‌ప్లాంట్ పోరాటానికి అనుకూలంగా బలమైన సెంటిమెంట్ వుంది. రాష్ట్ర ప్రజల్లో తమ పార్టీపై వ్యతిరేకత రాకుండా వుండడానికి అనేక పార్టీలవారు ఇక్కడ నటిస్తున్నారని కార్మికులు భావిస్తున్నారు. అందుకే వారిపై ఆధారపడకుండా అకుంఠిత దీక్షతో సమరశీల పోరాటం కొసాగించాలని పోరాట కమిటీ నిర్ణయించింది. విశాఖ స్టీల్‌ప్లాంట్ తెలుగు ప్రజల ఆత్మగౌరవం. 32 మంది త్యాగధనుల బలిదాన ఫలితం. దేశంలోనే పోరాటం ద్వారా సాధించుకున్న ఏకైక భారీ పరిశ్రమ. ఆనాడు 52 మంది ఎమ్మెల్యేలు కమ్యూనిస్టుల నాయకత్వంలో ప్రతిపక్షాలన్నీ కలిసి విద్యార్థుల ఆధ్వర్యంలో జరిగిన మహత్తర పోరాటం ఇది. కమ్యూనిస్టుల నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు, నందికొండ నాగార్జునసాగర్ కోసం జరిపిన భారీ పోరాటాలతోనే నేడు రాష్ట్రంలో భారీ పరిశ్రమ, భారీ సాగునీటి ప్రాజెక్టులు సాధించుకోగలిగాం. కానీ, నేడు ఎ.పి లో ఉన్న భారీ పరిశ్రమను విదేశీ 'పోస్కో' కంపెనీకి చౌకగా కట్టబెట్టాలనే కేంద్ర బిజెపి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఈ పోరాటం సాగుతున్నది. దేశంలోని 'భారీ పరిశ్రమలన్నీ అమ్మేస్తాం. లేకపోతే మూసేస్తాం' అని ప్రధానమంత్రి మోడీ బరితెగించి ప్రకటించారు. దేశ సంపదను విదేశీ, స్వదేశీ బడా పెట్టుబడిదారులకు అమ్మే హక్కు మోడీకి ఎవరిచ్చారు? రైతులు త్యాగాలతో భూములిచ్చారు. గత 75 సంవత్సరాలలో కార్మికుల కష్టార్జితంతో భారీ పరిశ్రమలు అభివృద్ధి చెందాయి. స్వాతంత్ర్యం వచ్చేనాటికి విద్యుత్‌గాని, రసాయనిక ఎరువులుగాని, పురుగు మందులుగాని లేవు. సోషలిస్టు దేశాల సహాయంతో నాటి ప్రభుత్వం అభివృద్ధి చేసింది. భారీ పరిశ్రమలను ఆధునిక దేవాలయాలుగా నెహ్రూ కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం కావాలని విశాఖ స్టీల్ ఉత్పత్తి 40 శాతం తగ్గించింది. 2020-21 సంవత్సరంలో విశాఖ స్టీల్‌కు రూ.948 కోట్లు లాభాలొచ్చాయి. ముడిసరుకులకు డబ్బులు ఉంచకుండా లాభాలన్నీ అప్పులకు చెల్లించారు. ఉత్పత్తి తగ్గించడానికి ఇదొక నాటకం. ఉత్పత్తి తగ్గించడం వల్ల 2022-23 విశాఖ స్టీల్‌కు రూ.1,000 కోట్ల విలువైన కోకింగ్ కోల్‌ను గంగవరం పోర్టులో మూడు రోజులుంచారు. విశాఖ స్టీల్‌ను బలహీనం చేయాలని బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తున్నది. 1980 లోనే విశాఖ స్టీల్‌ప్లాంట్ స్వంత పోర్టు కోసం గంగవరం, దిబ్బపాలెం గ్రామాల వారి భూములను రాష్ట్ర ప్రభుత్వం సేకరించింది. కానీ, టిడిపి, వైఎస్ఆర్ ప్రభుత్వాలు రెండూ ఆ భూములను ప్రైవేట్‌కు అప్పగించారు. డివియస్ రాజు మెడపై కత్తిపెట్టి గంగవరం పోర్టును అదానీ లాక్కొన్నాడు. రాష్ట్ర ప్రభుత్వ వాటా 10.5 శాతం జగన్‌మోహన్ రెడ్డి హారతి పళ్లెంలో పెట్టి అదానీకి అప్పగించారు. విశాఖ స్టీల్‌ను కబ్జా చేయడం కోసమే గంగవరం పోర్టును అదానీ లాక్కొన్నాడని ఇప్పుడు ఎవరికైనా అర్థం అవుతుంది. 'క్విట్ మోడీ, క్విట్ అదానీ' మన నినాదం. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు 16 వేల మంది పేద రైతులు 20 వేల ఎకరాల భూములిచ్చారు. వీరు నిజమైన త్యాగధనులు. విశాఖ స్టీల్ వచ్చి 35 సంవత్సరాలైనా నేటికీ సగం కుటుంబాలవారికి ఉద్యోగాలే రాలేదు. అదానీకి విశాఖ స్టీల్‌ను కట్టబెడితే నేడు వున్న ఉద్యోగాలు కూడా ఊడిపోతాయి. అతి ఆధునీకరణ, రోబోట్లను ఉత్పత్తిలో ఉపయోగిస్తారు. మనుషులు లేకుండా సెన్సార్లలో వాహనాలు నడుపుతారు. అందుకే ప్రైవేట్ అంటే ప్రమాదం. ప్రైవేట్ వారు ఎవరైనా లాభాల కోసమే కంపెనీలు నడుపుతారు.

# ఐక్యరాజ్యసమితి పేదరికపు అంచనాలు

ఐక్యరాజ్యసమితికి చెందిన యుఎన్‌డిపి ప్రకారం 2005 నుండి 2019 మధ్య కాలంలో భారతదేశంలో 41 కోట్ల 50 లక్షల మంది పేదరికపు స్థాయిని అధిగమించారు. కరోనా అనంతర కాలపు పరిస్థితి గురించిన అంచనాలను యుఎన్‌డిపి చెప్పలేదు. కాని అంతకు ముందరి కాలానికి సంబంధించి యుఎన్‌డిపి చెప్పినది విపరీతంగా ప్రచారం అయ్యింది. గొప్పలు చెప్పుకోడానికి అది దారి తీసింది. కాని, ఇక్కడ గమనించని వాస్తవం ఏమంటే యుఎన్‌డిపి పేదరికానికి సంబంధించి అంచనాలు వేసే పద్ధతి, అది తీసుకున్న కొలబద్దలు వేరు, మన దేశంలో పేదరికాన్ని అధ్యయనం చేయడానికి తీసుకునే కొలబద్దలు వేరు. యుఎన్‌డిపి అంచనాలు సైద్ధాంతికంగా సమర్థించుకోగలిగినవి కావు. ఆ అంచనాలకు రావడానికి అది ఉపయోగించిన గణాంకాలు కూడా సరైనవి కావు. మనం ఇంతవరకూ గ్రామీణ పేదరికం గురించి చర్చించాం. కరోనా మహమ్మారి విరుచుకు పడకముందు 2019-20లో మన దేశంలో నిరుద్యోగం అప్పటికి 45 ఏళ్ళకు పూర్వం ఏనాడూ లేనంత ఎక్కువ స్థాయికి చేరుకుంది. దీనిని బట్టి మన దేశంలో పేదరికం తగ్గలేదని స్పష్టంగా చెప్పవచ్చు. వాస్తవానికి అది మరింత పెరిగింది. కాని యుఎన్‌డిపి లెక్కలు దానికి భిన్నంగా చెప్తున్నాయి. కేంద్ర ప్లానింగ్ మంత్రి రావు ఇంద్రజిత్ సింగ్ ఈ ఏడాది ఏప్రిల్ 3న రాజ్యసభలో మాట్లాడుతూ 'మన దేశంలో పేదరికాన్ని అంచనా వేయడానికి 2011-12 తర్వాత ఏ విధమైన గణాంకాలూ అందుబాటులో లేవు' అని ప్రకటించారు. అందుచేత ఆ ఏడాది తర్వాత ఎంతమంది పేదరికస్థాయి నుండి బైట పడ్డారో చెప్పలేమని అన్నారు. అయితే ఐక్యరాజ్యసమితికి (ఐరాస) చెందిన యుఎన్‌డిపి (యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం) జులై 18న ఒక ప్రకటన చేసింది. దాని ప్రకారం 2005 నుండి 2019 మధ్య కాలంలో భారతదేశంలో 41 కోట్ల 50 లక్షల మంది పేదరికపు స్థాయిని అధిగమించారు. కరోనా అనంతర కాలపు పరిస్థితి గురించిన అంచనాలను యుఎన్‌డిపి చెప్పలేదు. కాని అంతకు ముందరి కాలానికి సంబంధించి యుఎన్‌డిపి చెప్పినది విపరీతంగా ప్రచారం అయ్యింది. గొప్పలు చెప్పుకోడానికి అది దారి తీసింది. కాని, ఇక్కడ గమనించని వాస్తవం ఏమంటే యుఎన్‌డిపి పేదరికానికి సంబంధించి అంచనాలు వేసే పద్ధతి, అది తీసుకున్న కొలబద్దలు వేరు, మన దేశంలో పేదరికాన్ని అధ్యయనం చేయడానికి తీసుకునే కొలబద్దలు వేరు. యుఎన్‌డిపి అంచనాలు సైద్ధాంతికంగా సమర్థించుకో గలిగినవి కావు. ఆ అంచనాలకు రావడాని కి అది ఉపయోగించిన గణాంకాలు కూడా సరైనవి కావు. మన దేశంలో పేదరికాన్ని అంచనా వేయడానికి ఒక ప్రధానమైన కొలబద్ద పౌష్టికాహారం. అది అందనివారు పేదలుగా పరిగణింపబడతారు. అంతే కాదు. మన జాతీయ శాంపిల్ సర్వే చాలా పెద్దది. ఆ సర్వే చాలా పెద్ద సంఖ్యలో ప్రజలను కలిసి వివరాలు సేకరిస్తుంది. ఐతే 2011-12 తర్వాత మన ప్రభుత్వం దగ్గర ఏ గణాంక వివరాలూ లేవని ఎందుకు ప్రకటించారు? ఆ తర్వాత 2017-18 సంవత్సరంలో చేసిన సర్వేలో బైటపడ్డ చేదు వాస్తవాలను వెల్లడించే సాహసం కేంద్ర ప్రభుత్వానికి లేకుండాపోయింది. ఆ తర్వాత మోడీ ప్రభుత్వం ఎటువంటి సర్వేనూ చేపట్టనే లేదు. అందుచేత తమ వద్ద 2011-12 తర్వాత వివరాలు లేవంటూ బుకాయిస్తున్నారు. ఇక యుఎన్‌డిపి సర్వే విధానం చూస్తే అది పూర్తిగా భిన్నమైనది. పేదరికపు అంచనాల కోసం అది తీసుకునే సూచికలు కొన్ని ఉన్నాయి. వాటన్నింటినీ బట్టి ఒక అంచనాకి వస్తారు. ఉదాహరణకి: ఒక వ్యక్తి ఎంత ఎత్తు ఉన్నాడు అన్నది కొలిచి దాని వర్గాన్ని లెక్కిస్తారు. అలా వచ్చిన అంకెను 18.5తో



గుణిస్తారు. అప్పుడు వచ్చిన అంకె కన్నా ఆ వ్యక్తి తక్కువ కిలోల బరువు ఉంటే అతడు పేదవాడిగా లెక్క (ఉదా: ఎత్తు 1.5 మీటర్లు అయితే దాని వర్గం 2.25. దానిని 18.5తో గుణిస్తే 41.625 కిలోలు వస్తుంది. ఆ వ్యక్తి బరువు అంతకన్నా తక్కువ ఉంటేనే అతడిని పేదవాడుగా గుర్తిస్తారు). ఇంకొక కొలబద్ద: ఆ ఇంట్లో గత ఐదేళ్ళలో 18 సంవత్సరాల వయస్సు లోపు ఉన్నవారు ఎవరైనా మరణించారా? అన్నది. ఇంకొకటి: ఆ ఇంట్లో 12 ఏళ్ళ వయస్సుకు పైబడిన పిల్లలు ఉంటే వారు కనీసం 6 సంవత్సరాల స్కూలు చదువు పూర్తి చేశారా? లేదా? అన్నది. స్కూలుకు పోయే వయస్సు ఉన్న పిల్లల్లో 8వ తరగతి వరకూ చదవకుండా మధ్యలోనే ఆపివేశారా? అన్నది ఇంకొకటి. 'ఆధునిక' సమాజాలుగా పరివర్తన జరుగుతున్న ఏ సమాజంలోనైనా పైన తెలిపిన కొలబద్దల ప్రాతిపదికన చూస్తే అభివృద్ధి తప్పనిసరిగా జరుగుతున్నట్టే అనిపిస్తుంది. ఉదాహరణకి: 18 ఏళ్ళ లోపు వయస్సు ఉండే పిల్లల్లో మరణాల రేటు ఆ సమాజాల్లో తగ్గుతూనే వుంటుంది. అదేమాదిరిగా స్కూలుకి పోయే పిల్లల సంఖ్య పెరుగుతూనే వుంటుంది. ముఖ్యంగా మంచి చదువు ఉంటే మంచి భవిష్యత్తు ఉంటుంది అన్న భావన అప్పో, సప్పో చేసైనా పిల్లల్ని చదివించాలనే తాపత్రయం ఉండే తల్లిదండ్రులు పెరుగుతున్నకొద్దీ స్కూళ్ళకి పోయే పిల్లల సంఖ్య పెరుగుతుంది. మధ్యాహ్న భోజన పథకం వంటివి కూడా స్కూలు హాజరు రేటును మెరుగుపరుస్తాయి. ఐతే, ఆ కుటుంబపు ఆదాయం తగ్గిపోతున్నా, ఈ కొలబద్దలన్నీ అందుకోవచ్చు. ఆ కుటుంబం ఇతరత్రా వినియోగించే సరుకుల మొత్తం అంతకంతకూ తగ్గించుకుంటూ బిడ్డల్ని చదివించుకోవడం జరుగుతుంది. అంటే ఆ కుటుంబంలో ఒకవైపు పేదరికం పెరుగుతున్నా, యుఎన్‌డిపి కొలబద్దలను బట్టి చూస్తే, ఆ కుటుంబం పేదరికంలో లేనట్టే లెక్క. యుఎన్‌డిపి తన కొలబద్దలు పేదరికాన్ని బహుముఖంగా పరిశీలించడానికి తోడ్పడతాయని చెప్తుంది. ఈ బహుముఖపు పేదరికం అంటే ఏమిటి? ఈ పెట్టుబడిదారీ వ్యవస్థ సమాజపు ఆధునీకరణ ఏ విధంగా జరగాలని కోరుకుంటుందో ఆ దిశకు అనుగుణంగా ఇది ఉంటుంది. మరి ఈ ఆధునీకరణ జరగడానికి మూల్యం ఎవరు చెల్లిస్తున్నారు? శ్రామిక ప్రజలా? లేక సంపన్నులా? యుఎన్‌డిపికి ఈ ప్రశ్న అసలు ఉదయించదు. ఆధునీకరణ జరిగిందా లేదా అన్నదే దానికి ముఖ్యం (వ్యవసాయంలో యంత్రాల వినియోగం పెరిగి కూలీలకు పనులు దక్కకుండా పోయినా అది అభివృద్ధికిందే లెక్క. రెగ్యులర్ కార్మికుల స్థానంలో కాంట్రాక్టు కార్మికులను పెట్టుకుని నడిపే పరిశ్రమలు పెరిగితే అదీ అభివృద్ధి కిందే లెక్క). ఇప్పుడు ప్రభుత్వ ఆధ్వర్యంలో మన దేశంలో ఈ తరహా ఆధునీకరణ వేగంగా జరుగుతోంది. అందుకే యుఎన్‌డిపి లెక్కల్లో మన దేశంలో పేదరికం తగ్గినట్టు కనిపిస్తోంది. కాని ఈ ఆధునీకరణకు మూల్యం చెల్లిస్తున్నది శ్రామిక ప్రజలే. వారి వినిమయ శక్తి (లేదా కొనుగోలు శక్తి) పడిపోతోంది. మారుతున్న కాలానికి అనుగుణంగా కుటుంబం చేసే ఖర్చులలో ప్రాధాన్యతలు కూడా మారిపోతున్నాయి. ముఖ్యంగా ఆహారం కోసం చేసే ఖర్చు తగ్గుతోంది. అందువల్ల పేదరికాన్ని అంచనా వేయడానికి ఆ యా కుటుంబాల ఆహారపు పౌష్టిక విలువలను (ఎన్ని క్యాలరీల శక్తినిచ్చే ఆహారాన్ని తీసుకుంటున్నారు అన్నది) ప్రాతిపదికగా తీసుకోవడం అవసరం. పేదరికపు తీరు తెన్నులకు అద్దం పట్టే ప్రమాణం ఇదే. అంతే కాదు, కుటుంబపు వాస్తవ ఆదాయం పెరుగుతోందా లేక తగ్గుతోందా అన్నది కూడా ఈ ప్రమాణాన్ని బట్టి నిర్ధారించగలుగుతాం. రూపాయి లెక్కల్లో ఆదాయం పెరిగినట్టు కనిపించినా, ఆ రూపాయి విలువ నిగ్గు తేల్చేది ఒకానొక కుటుంబం పౌష్టికాహారాన్ని పొందగలుగుతోందా లేదా అన్న పరిశీలనే. ఇటువంటి ముఖ్యమైన కొలబద్ద-పౌష్టికాహారం పొందగలగడం-యుఎన్‌డిపి పెట్టుకున్న ప్రమాణాలలో ఆరో వంతు ప్రాధాన్యత మాత్రమే కలిగివుంది. పైగా పౌష్టికాహార లభ్యతకు వాళ్ళు ఇచ్చే నిర్వచనమే వేరుగా ఉంది. శరీరానికి తగ్గట్టు బరువు ఉందా లేదా అన్నది (బాడీ-మాస్ ఇండెక్స్), వారి ప్రమాణం. పౌష్టికాహారం పొందలేనప్పుడే బరువు తగ్గుతుంది. ఒక్కోసారి బరువులో తేడా కనిపించకపోవచ్చు కాని రోగాలబారిన పడే అవకాశాలు పెరుగుతాయి. అంటే శరీరపు బరువును బట్టి పేదరికాన్ని లెక్క వేయడం శాస్త్రీయం కాదు. నిజానికి పౌష్టికాహారం తీసుకోలేకపోతే ఆ వెంటనే శరీరపు బరువు తగ్గిపోదు. దానికి కొంత కాలం పడుతుంది. అందుచేత యుఎన్‌డిపి పెట్టుకున్న కొలబద్దలకు వాస్తవ పౌష్టికాహార సమస్య దొరకదు. పైగా దీనికి ఆరో వంతు ప్రాధాన్యత మాత్రమే ఇవ్వడం బట్టి యుఎన్‌డిపి దృక్కోణం ఏమిటో తెలుస్తూనే వుంది. యుఎన్‌డిపి ప్రమాణాలకు, మన జాతీయ శాంపిల్ సర్వే ప్రమాణాలకు ఎంత తేడా ఉందో తెలియాలంటే ఈ ఉదాహరణ చూడాలి: 2005-2006 నాటికి భారతదేశంలో 64 కోట్ల 50 లక్షల మంది పేదలు ఉన్నారని, 2015-16 నాటికి ఈ సంఖ్య 37 కోట్లకు పడిపోయిందని యుఎన్‌డిపి లెక్కలు తెలుపుతున్నాయి. అంటే అప్పటికి 27 కోట్ల 50 లక్షల మంది పేదరికం నుండి బైటపడినట్లు ఔతుంది. అదే జాతీయ శాంపిల్ సర్వే 75వ రౌండ్ సర్వేలో (2017-18) గ్రామీణ ప్రాంతంలో ప్రజల వినియోగం (అన్ని సరుకుల, సేవలనూ కలుపుకుని) 9 శాతం పడిపోయిందని తేల్చింది. (ఈ నిర్ధారణ మోడీ ప్రభుత్వాన్ని ఎంత వణికించిందంటే ఆ గణాంకాలను విడుదల చేసిన కొద్ది గంటలలోపే వాటిని తొలగించివేసి, ప్రజానీకానికి దొరక్కుండా దాచిపెట్టింది. ఆ కొద్ది గంటల వ్యవధి లోపలనే కొందరు వ్యక్తుల ఆ గణాంకాలను వీలైన మేరకు డౌన్‌లోడ్ చేసుకున్నారు. అప్పటి మీడియాలో కూడా ఆ గణాంకాల ఆధారంగా కొంత చర్చ జరిగింది.) భారత ప్రణాళికా సంఘం మొదట్లో గ్రామీణ ప్రజలకు కనీసం 2200 క్యాలరీల శక్తి రోజుకు ఒక్కొక్కరికి అందాలన్నది ప్రమాణంగా నిర్ణయించింది. ఆ లెక్క చూస్తే 1993-94లో కనీస పౌష్టికాహారం పొందలేని గ్రామీణులు 58 శాతం ఉన్నారు. 2011-12 నాటికి వాళ్ళ 68 శాతానికి పెరిగారు. 2017-18 నాటికి వాళ్ళు అమాంతం 77 శాతానికి పెరిగారు! కాని యుఎన్‌డిపి లెక్కల్లో మన దేశంలో కోట్లాది మంది పేదరికం లోంచి బైటపడ్డారు! మనం ఇంతవరకూ గ్రామీణ పేదరికం గురించి చర్చించాం. కరోనా మహమ్మారి విరుచుకు పడకముందు 2019-20లో మన దేశంలో నిరుద్యోగం అప్పటికి 45 ఏళ్ళకు పూర్వం ఏనాడూ లేనంత ఎక్కువ స్థాయికి చేరుకుంది. దీనిని బట్టి మన దేశంలో పేదరికం తగ్గలేదని స్పష్టంగా చెప్పవచ్చు. వాస్తవానికి అది మరింత పెరిగింది. కాని యుఎన్‌డిపి లెక్కలు దానికి భిన్నంగా చెప్తున్నాయి. యుఎన్‌డిపి పెట్టుకున్న కొలబద్దలను ఇక్కడ మనం విమర్శించడం ప్రధానాంశం కాదు. ఆ కొలబద్దల ఆధారంగా పేదరికం పెరిగిందా లేక తగ్గిందా అన్న నిర్ధారణకు రావడాన్ని మనం విమర్శిస్తున్నాం. దేశంలో పేదరికంపై జరుగుతున్న చర్చ కాస్తా యుఎన్‌డిపి గణాంకాలతో పూర్తిగా దారి తప్పింది. మన దేశం పెట్టుకున్న కొలబద్దలకు, యుఎన్‌డిపి కొలబద్దలకు మధ్య తేడాను గమనించకపోతే చర్చను మళ్ళీ గాడిలో పెట్టడం సాధ్యం కాదు. మొత్తం 121 దేశాలకుగాను ప్రపంచ ఆకలి సూచికలో 107 వస్థానానికి దిగజారిన మన దేశంలో మరోవైపు కోట్లాదిమంది ప్రజలు పేదరిక స్థాయి నుండి బైట పడ్డారని చెప్పుకుంటే దానిని ఏ విధంగా ప్రజలు విశ్వసిస్తారు?

# దేశం ఎన్నడో తల దించుకున్నది

దేశం ఎన్నడో తల దించుకున్నది
ఈ రోజు మరోసారి... అంతే!
ఇంకోసారి తలదించుకోదన్న భరోసా
కూడా ఏమీ లేదు
దాని తల ఎన్నడో ఎక్కడో ఎప్పుడో
పెట్టుకున్నది!
మతం కుక్కిన మౌఢ్యంతో
మనుషుల బుర్రలు చెదలు పట్టి
దేశాన్ని దినవెులతో నిరంతరం
ఊరేగిస్తూనే ఉన్నారు

కాకపోతే ఇప్పుడు దేశం దేహం
మణిపూర్ కుకీ అయ్యింది
గతంలో ఈ దేహం పేరు ఖైర్లాంజీ
ఇంకా వెనక్కిపోతే - గుజరాత్
అంతకన్నా వెనక్కి పోతే - కారంచేడు
ఈ దేశపు అణువణువూ
అన్నను చెల్లిపై కొడుకును తల్లిపై
ఉసి గొలిపే వికృతానంద భరితం!

ఒక మతంపై మరో మతం
ఒక కులంపై మరో కులం
ఒక జాతిపై మరో జాతి
మారణకాండ జరిపే ఉన్మాద చరిత్ర ఈ
దేశానిది
ఏ వ్యవస్థలూ ఇక్కడ బాధితుల పక్షం
వహించవు
ఓట్లు రాబట్టుకోడానికి
సీట్లు గెలుచుకోడానికి
అధికార పీఠాలు అదిమి పట్టుకోడానికి
ప్రాంతాలు ఆక్రమించుకోడానికి
సంపదలు దోచుకోడానికి
ఆధిపత్యం నిరూపించుకోడానికి
పీడిత స్త్రీల దేహాలు ఇక్కడ
నగంగా ఊరేగించబడుతుంటాయి
అసహ్యంగా చేతులతో తడుముతూంటాయి
అత్యాచారాలకు ఆలవాలమౌతుంటాయి!

పోలీస, సైన్యం, న్యాయవ్యవస్థ
అన్నీ అంతే... ఎంతకు అంతే!

ఉరికే వేట మృగాలకు తిండిని
విసిరేసినట్టు
రక్షణ కొరకు తమను ఆశ్రయించిన
వారిని
ఉన్మాదులకు స్వయంగా
అప్పగించేస్తుంటారు

మౌనం ఓ వ్యూహాత్మక కుట్ర !
మేలు కోవాల్సింది పీడిత జనమే ...
ఆయుధంగా మలుచుకోవాల్సింది మనల్ని
మనమే!



\- పి. మురళీకుమార్

# మునిసిపల్ కాంట్రాక్టు ఉద్యోగుల ధర్నా



నరసాపురం, ఆగస్టు 1 (ప్రజాపాలన ప్రతినిధి) : మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఆప్కస్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, సిఐటియు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ ఉద్యోగులు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా మున్సిపల్ ఎంప్లాయిస్ నాయకుడు నల్లి థామస్, సిఐటియు పట్టణ అధ్యక్షుడు ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికల ముందు ప్రతిపక్ష నేతగా అసెంబ్లీలోను, పాదయాత్రలోనూ మున్సిపల్ ఉద్యోగ కార్మికులకు అనేక హామీలు ఇచ్చారని తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే సిపిఎస్ ను రద్దుచేస్తానని, ఉద్యోగులకు మెరుగైన పిఆర్సి ఇస్తానని, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బందిని ఆరు నెలల్లో పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. హామీ ఇచ్చి నాలుగున్నర సంవత్సరాలు గడుస్తున్న ఇచ్చిన హామీను నిలబెట్టుకుని మున్సిపల్ ఉద్యోగులకు న్యాయం చేయలేదని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయకుండా మోసం చేశారని విమర్శించారు. ఉద్యోగులకు నాలుగు శాతం జీతాలు కోతతో రివర్స్ పిఆర్సి ఇచ్చి సిపిఎస్ రద్దు చేయకుండా ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేయటం తగదని అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణం మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, సిపిఎస్ ను రద్దుచేయాలని, సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని, క్లబ్ డ్రైవర్లకు నెలకు 18,500 జీతాన్ని ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ కమిషనరుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి పొన్నాడ రాము, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షు కవురు పెద్దిరాజు, సిఐటియు నాయకులు నోములు కొండ, వాసు, రామలింగడు, మునిసిపల్ కార్మికులు పి నాగబాబు, వె నారాయణ, సూర్య, దుర్గారావు, అబ్బులు, ధనరాజు, రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పలపాడు సొసైటీ నూతన అధ్యక్షుడుగా పాము సూరిబాబు

కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం, గండేపల్లి మండలం ఉప్పలపాడు సొసైటీకి నూతన అధ్యక్షుడిగా పాము సూరిబాబు నియమితుల య్యారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించిన నాటి నుండి పార్టీ కోసం కష్టపడుతూ పని చేస్తున్నారు. ఈ సందర్భంగా పాము సూరిబాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు సహకారంతో ఈ పదవి తనకు వరించిందని అన్నారు. ఉప్పలపాడు సొసైటీలో ఉన్న రైతులకు అందుబాటులో ఉంటూ సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.



## పత్రికా ప్రకటన

ఇందు మూలముగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా నా క్లయింట్ అయిన పల్నాడు జిల్లా, నరసరావుపేట మండలం, ములకలూరు గ్రామ వాస్తవ్యులైన యగలపాటి కాశయ్య గారి కుమారుడు యగలపాటి వెంకటరత్నం ఆధార్ నంబర్ 4539 62288994 నుండి సమాచారం పొంది తెలియజేయునది ఏమనగా ది. 22-07-2023 వ తేదీన చప్పిడి సాంబశివరావు వలన దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తికి రద్దు దస్తావేజులను వ్రాయించుకొని క్రింద ఉదహరించిన లింకు డాక్యుమెంట్లను తీసుకొని నరసరావుపేట నుండి ములకలూరు వెళ్ళు మార్గ మధ్యమున క్రింద ఉదహరించిన డాక్యుమెంట్లు పడిపోయినవి.

1) ది.23-06-1983 మొలమటి రంగారావు వలన కందకట్ల హనుమంతరావు గారు పొందిన రిజిష్టర్ డాక్యుమెంట్ నెంబరు 3281/1983.
2) ది. 16-4-1990 కందకట్ల హనుమంతరావు గారి వలన అన్సర్ ఖాన్ గారు పొందిన రిజిష్టర్ డాక్యుమెంట్ నెంబరు 1450/1990.
3) ది. 16-4-1990 వ తేదీన కందకట్ల హనుమంతరావు గారి వలన పెండ్యాల మోహన్ రావు గారు పొందిన రిజిష్టరీ డాక్యుమెంట్ నెంబరు 1452/1990.
4) ది.16-04-1990 వ తేదీన కందకట్ల హనుమంతరావు గారి వలన మద్ది వెంకట తులసి కోటేశ్వరరావు గారు పొందిన రిజిష్టరీ డాక్యుమెంట్ నెంబరు 1451/1990.
5) ది. 28-12-2007 న అనసర్ ఖాన్, పెండ్యాల మోహన్ రావు, మద్ది వెంకట తులసి కోటేశ్వరరావు గార్ల వలన రాంపర్ల ప్రకాశరావు పొందిన రిజిస్టరీ డాక్యుమెంట్.
6) ది. 19-6-2008 న రాంపర్ల ప్రకాశరావు వలన కంచర్ల మహాలక్ష్మి గారు పొందిన రిజిష్టరీ డాక్యుమెంట్ నెంబర్ 7978/2008.
7) ది. 24-03-2011 న కంచర్ల మహాలక్ష్మి గార్ల వలన యన్నం రవీంద్రరెడ్డి, మేడపాటి వీరవెంకటరామారెడ్డి రిజిష్టరీ పొందిన డాక్యుమెంట్ నెం. 4743/2011.
8) ది. 23-09-2011 యన్నం రవీంద్రరెడ్డి, మేడపాటి వీరవెంకటరామారెడ్డి గార్ల వలన శీలు విజయకుమార్ గారు పొందిన రిజిష్టరీ డాక్యుమెంట్ నెం. 17606/2011.
9) 02-02-2011 న శీలు విజయకుమార్ గారి వలన కామూరి పెద్ద వెంకటేశ్వరరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి గార్లు పొందిన రిజిష్టరీ డాక్యుమెంట్ నెం. 1325/2012.
10) ది. 26-4-2012 న కామూరి పెద్ద వెంకటేశ్వరరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి గార్ల వలన అరకిల్ పాండే విఠల్ సునీల్ గారు పొందిన రిజిష్టరీ డాక్యుమెంట్ నెం. 5681/2012.
11) 12-11-2018న అరకిల్ పాండే విఠల్ సునీల్ గారు వలన యగలపాటి వెంకట రత్నం పొందిన డాక్యుమెంట్ నెం. 17232/2018.
12) ది. 28-02-2020న యగలపాటి వెంకట రత్నం వలన చప్పిడి సాంబశివరావు గారు పొందిన రిజిష్టరీ డాక్యుమెంట్ నెం. 3066/2002.

పైన తెలిపిన డాక్యుమెంట్లను క్రింద తెలిపిన షెడ్యూల్ ఆస్తికి సంబంధించి నా క్లయింట్ అయినటువంటి యగలపాటి వెంకటరత్నం గారు మార్గ మధ్యమున పోగొట్టుకున్నారు.

కావున ఇందుమూలంగా యావత్ మందికి తెలియజేయునది ఏమనగా సదరు పైన తెలిపిన ఒరిజినల్ దస్తావేజులు దొరికిన వారు దగ్గరలోని పోలీస్ స్టేషన్ వద్దగాని లేదా క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను గాని సంప్రదించి అందజేసిన యెడల తగిన పారితోషకం ఇవ్వబడునని తెలియజేయడమైనది.

షెడ్యూల్ :- నరసరావుపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, డిటో నరసరావుపేట సబ్ రిజిష్టర్, నరసరావుపేట లిమిట్స్కి వెలుపలగా, నరసరావుపేట రెవెన్యూ ఏరియాలోని సత్తెనపల్లి రోడ్డుకు పడమర వైపున అయ్యప్పస్వామి గుడికి వెనుకవైపున బి. సి. కాలనీ సమీపంలో గల ఆస్తి యొక్క వివరములు.

నరసరావుపేట గ్రామ డి. నెం. 69, య. 12.25 ట్లులో య. 1.50 సెంట్లలో ప్లాట్లు వేయగా సదరు ప్లాట్లు లోని ప్లాట్ నెంబరు 15, 16, 17 లు ఏకఖండముగా గల ఖాళీ స్థలమునకు హద్దులు-
తూర్పు : మువ్వల సుబ్రమణ్యం వగైరాల హద్దు-అ.52.5 లు
దక్షిణం: 30 అడుగులు వెడల్పు గల రోడ్డు హద్దు- అ.76 లు
పడమర : 15 అడుగుల వెడల్పు గల రోడ్డు హద్దు-అ.52.5 లు
ఉత్తరం : షేక్ అబ్దుల్ ఖాదర్ రెహమాన్ గార్ల స్థలం హద్దు-అ.78.6లు

ఈ హద్దుల మధ్యన గల 438.65 చ.గలకు సరియగు ఖాళీ స్థలము.

సంప్రదించవలసిన నెంబరు ఫోన్ : 9985428259.

M. LAKSHMINARAYANA
ADVOCATE
NARASARADPET
CELL NO. 9700082344.

# నగరంలో పశువులు రహదారికి అడ్డంగా లేకుండా చేసి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా నివారించాలి: జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు



మచిలీపట్నం కలెక్టరేట్ : ఆగస్ట్ 01, ప్రజాపాలన :మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, జిల్లాఅధికారులు, క్షేత్రాధికారు లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి రహదారుల్లో పశువుల తొలగింపు, ఆక్వా జోన్, ఓటర్ల జాబితా పరిశీల న, జగనన్నకు చెబుదాం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మచిలీపట్నం నగరంలో పలుచోట్ల రహదారుల్లో అడ్డంగా పశువులు ఉంటున్నాయని దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. నగరంలో ఎక్కడా కూడా రహదారుల్లో పశువులు ఇకపై ఉండరాదని స్పష్టం చేశారు. తక్షణమే మునిసిపల్ కమిషనర్ స్పందించి ఆర్డిఓ రవాణా, పోలీసు శాఖల సమన్వయంతో రహదారుల్లో పశువులు లేకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యులైన వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. జిల్లాలో మొత్తం ఎంత విస్తీర్ణంలో ఆక్వాజోన్, నాన్ ఆక్వా జోన్ ఉందో వివరాలు సేకరించాలని, ఆక్వా జోన్ల పరిధిలో ప్రైవేటు, ప్రభుత్వ స్థలాలు ఏ మేరకు ఉన్నాయో వాటి వివరాలతో కూడిన నివేదికను ఈ నెల 11 వ తేదీలోగా అందించాలని కలెక్టర్ జిల్లా మత్స్యశాఖ అధికారిని సంబంధిత రెవెన్యూ డివిజన్ అధికారులను ఆదేశించారు.

గ్రామాల్లో అందుబాటులో ఉన్న రికార్డులను పరిశీలించి రెవెన్యూ, సర్వే, వ్యవసాయ అధికారుల సమన్వయంతో వివరాలు సేకరించాలని మత్స్యశాఖ అధికారికి సూచించారు. ఇంటింటి ఓటర్ల జాబితా పరిశీలన కార్యక్రమాన్ని భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఈనెల 20వ తేదీ లోగా సజావుగా పూర్తి చేయాలన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం కింద వచ్చిన అర్జీలకు సరైన ఎండార్స్మెంట్ ఇవ్వాలని ఇందుకోసం స్టాండర్డ్ ఆపరేషనల్ ప్రొసీజర్ (ఎన్ఓపి )లను క్షేత్రస్థాయి అధికారులందరికీ తప్పనిసరిగా పంపించాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్సో మచిలీపట్నం, ఉయ్యూరు గుడివాడ ఆర్డీవోలు ఐ.కిషోర్, విజయ్ కుమార్, పద్మావతి మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాసరావు, ఎంపీడీవోలు తహసిల్దారులు తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఆడియో లీక్‌పై వైసీపీ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ వివరణ



కర్నూల్ ప్రజపాలన ప్రతినిధి : కర్నూలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ ఓ మహిళతో మాట్లాడిన ఆడియో సంభాషణ సోషల్ మీడియాలో వైరల్ మారిన నేపథ్యంలో దీనిపై ఆయన వివరణ ఇచ్చారు. ఈ మేరకు ఆదివారం కర్నూలులో ఆయన మీడియాతో మాట్లాడుతూ... తనపై ప్రతిపక్ష తెలుగు దేశం పార్టీ నాయకులు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. తాను ఓ మహిళతో మాట్లాడింది వాస్తవమేనని.. అందులో అసభ్యకరంగా ఏముందని ప్రశ్నించారు. రెండేళ్ల క్రితం నాటి ఆడియో క్లిప్‌ను ప్రతిపక్ష పార్టీలు ఇప్పుడు తెరపైకి తెచ్చాయని ఆరోపించారు. ఎన్నికలు దృష్టిలో పెట్టుకునే ఇదంతా చేస్తున్నారన్నారని ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ ఆరోపించారు. ఎమ్మెల్యే వద్దకు ఎన్నో సమస్యలతో ఎంతో మంది వస్తుంటారని.. వారితో మాట్లాడటం తప్పు ఎలా అవుతుందని ప్రశ్నించారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఆడియోపై సమగ్ర విచారణ జరపాలని పోలీసులను కోరనున్నట్లు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ తెలిపారు. ఆ ఆడియోలో ఏముందంటే?"నా మీద నీకు నమ్మకం లేదా? అంతా మేము చూసుకుంటాం.. బిజినెస్‌లో షేర్ ఇస్తాం కదా! ఎంత పెట్టుకోగలవు" అంటూ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ ఓ మహిళతో ఫోన్ కాల్ మాట్లాడారు. "3 వరకు పెట్టుకుంటాను. మీ ఇంటికి వచ్చి నేరుగా మీతోనే మాట్లాడుతాను" అంటూ మహిళ సమాధానం ఇచ్చారు. ఆ ఆడియో క్లిప్‌లో వీటితో పాటే మరి కొన్ని సంభాషణలు ఉన్నాయి. ఎమ్మెల్యేతో మాట్లాడిన మహిళ ఎవరు? ఆ డీల్ ఏంటి? అనేదానిపై రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. దీనిపై తెలుగు దేశం పార్టీ అధికారిక ట్విట్టర్ అకౌంట్‌లో పోస్ట్ చేసింది. "ప్రజాసేవ అంటే ప్రజలను పిండుకోవడం, ప్రజల నుంచి దండుకోవడం అనుకున్నట్టున్నారు వైసీపీ నేతలు. అందులోనూ ఈసారి ఓడిపోవడం ఖాయం అని తెలిసాక రేపు అన్నది లేదు అన్నట్టుగా తెగబడుతున్నారు. వైసీపీ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ ఎలా అడ్డంగా దొరికిపోయారో చూడండి." అంటూ వీడియో పోస్ట్ చేసింది. ఈ క్రమంలో ఆడియో సంభాషణలపై ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ వివరణ ఇచ్చారు. ఆడియో లీక్‌పై వైసీపీ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ వివరణ

# సార్వత్రిక క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ



పల్నాడు జిల్లా. నరసరావుపేట .ఆగస్టు 1. (ప్రజాపాలన ప్రతినిధి,) మణిపూర్ రాష్ట్రంలో జరిగిన హింసాకాండను ఖండిస్తూ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ నరసరావుపేట ప్రెసిడెంట్ డి. షద్రక్, వైస్ ప్రెసడెంట్ డి. నతానియేలు , సెక్రెటరీ కె. రవి కుమార్, జాయింట్ సెక్రటరీ పి.అంతోని, ట్రెజరర్ కె. దేవదాస్, వైస్ ట్రెజరర్ యం. ఇశ్రాయేలు, మెంబెర్స్ : యస్. ఆనంద్, వై. బాలరాజు , ఆర్. ప్రసన్నకుమార్, డి. దానియేలు, జి. సైలస్ కుమార్, సలహాదారులు : కె. ఆర్చిరావు , షేక్ ఇస్మాయిల్ మొదలగు వారు పాల్గొని జాయింట్ కలెక్టర్ గారికి మెమొరాండం ఇవ్వడం జరిగినది . మన యం.యల్. ఏ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గారు, సంఘీభావం తెలిపారు. ముస్లిం జె. ఏ. సి. సంఘీభావం తెలియజేశారు. ఈ శాంతి ర్యాలీ జయకరంగా జరిగినదిని తెలియజేస్తూ ప్రభుత్వాలు, అధికారులు, రాజ్యాంగం అమలు ఆగునట్లు చూడాలని కోరుచున్నాము. మణిపూర్ రాష్ట్రంలో ప్రశాంత వాతావరణం తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వమునకు విజ్ఞప్తి చేస్తున్నాము అని అన్నారు.

# గడప గడపకు మన ప్రభుత్వం: జ్యోతుల చంటిబాబు



గోకవరం ఆగస్ట్ 1ప్రజాపాలన : తంటికొండ గ్రామంలో గడప గడపకు తిరుగుతూ జగనన్న ప్రజలకు ఇస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయో లేదో అని ప్రతి గడపకు వెళ్ళి తెలుసుకున్నారు. ప్రజల ఆగ్రామంలో ఉన్న త్రాగునీటి మరియు డ్రైనేజీ వ్యవస్థ సమస్యలను శాసనసభ్యులు వారి దృష్టికి తీసుకురాగా ఆ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. ఈసందర్భంగా శాసనసభ్యులు వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేదవాడికి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమం చూసి ఓర్చుకోలేక బురదజల్లే ప్రతిపక్ష పార్టీ వాళ్లు చేపడుతున్నారు. గత ప్రభుత్వంలో హామీల మీద హామీలు ఇచ్చిన చంద్రబాబు నాయుడు హామీలను నెరవేర్చక పోగా ఇప్పుడు పేదలకు జరుగుతున్న మంచిని చూసి ఓర్చుకోలేక బురదజల్లే కార్యక్రమం చేపట్టారు అన్నారు. ఈ రాష్ట్రంలో ప్రతి పేదవాడికి మంచి చేస్తున్న వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది కేవలం ఒక్క జగన్మోహన్ రెడ్డి గారు మాత్రమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో గోకవరం మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# రైతాంగ సంక్షేమానికి ఎమ్మెల్యే, వైసీపీ ఇన్చార్జిల కృషి ప్రశంసనీయం: వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి



చీరాల, ఆగస్ట్ 01, ప్రజాపాలన : చీరాల ప్రాంత రైతాంగ సంక్షేమానికి, వారి శ్రేయస్సుకు, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైసీపీ చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ ల కృషి ప్రశంసనీయమని, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి అ న్నారు. చీరాల మండలం, కొత్తపాలెం రైతు భరోసా కేంద్రంలో, చీరాల వ్యవసాయ సలహామండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి చేతులమీదు గా, 50శాతం రాయితీపై రైతులకు పచ్చిరొట్టపైర్ల విత్తనాలైన, జీలుగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఛైర్మన్ రమణారెడ్డి మా ట్లాడుతూ, రైతన్న మోము లో చిరునవ్వు చూడటమే లక్ష్యంగా,వైసీపీ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. చీరాల మం డలానికి మొత్తం 34 క్వింటాళ్ల జీలుగ విత్తనాలను పంపిణీ చేశామన్నారు. 2023 ఖరీఫ్ సీజనులో మే నుండి, మొదలై జులై 31 వరకు, డి-కృషి యాప్ ద్వారా పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో ఏ.ఓ.సుమతి, కొత్తపాలెం గ్రామ వి.ఎ.ఎ.లు, ధీరజ్, రైతులు పాల్గొన్నారు.

# మంచి నీటిని అధిక ఉష్ణోగ్రతలో కాచి చల్లార్చి తాగాలి

### నగరంలోని ప్రజలకు విజ్ఞప్తి చేసిన కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు షేక్ ఉస్మాన్

విజయవాడ: ఈ మధ్య కురిసిన వర్షాల కారణంగా,పోన్నూరు రోడ్డులో ని వాటార్ ట్యాంక్ వద్ద పైప్ లైన్ పగిలి 30రోజుల నుండి వర్షం కురిసినప్పుడు డ్రైనేజీ నీళ్ళు మంచి నీటితో కలుషితం అయి,నందివేలుగు రోడ్డులో ఉన్న మంచి నీరు ప్యూరి ఫై అయ్యే ట్యాంక్ లను సుబ్రపరచ కుండా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ప్రజల ప్రాణాలతో చెలగాటం అడోద్దని నగర అధ్యక్షులు షేక్ ఉస్మాన్ మండి పడ్డారు ఎ ప్రాంతం లో చూసిన ప్రజలు టైఫాయిడ్, మలేరియా, జ్వరాల తో చాలా ఇబ్బంది పడుతున్నరని ఇలానే పైప్ లైన్ లు మరమ్మతులు చెపట్టలని ఉస్మాన్ గారు డిమాండ్ చేశారు వెంటనే నగర కమిషనర్ జోక్యం చేసుకుని వాటార్ ప్యూరి ఫైర్ అయ్యే ట్యాంక్ లను పరిశీలించి తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అలా కాని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కమిషనర్ కార్యాలయం దగ్గర నిరసన కార్యక్రమాం చేపట్టటం జరుగుతుందని ఉస్మాన్ గారు హెచ్చరించారు.ప్రజలు నీళ్ళ ను కాచి చల్లార్చి తాగాలి అని ప్రజలకు ఉస్మాన్ గారు విజ్జాప్తి చేశారు.

# ఆంధ్రా యూనివర్సిటి లో 130 కోట్ల విలువైన 5 ప్రాజెక్టులను ప్రారంభించిన జగన్ మోహన్ రెడ్డి






విశాఖపట్నం, ప్రజా పాలన ప్రతినిధి ఆగస్టు 1: ఆంధ్ర విశ్వ విద్యాలయానికి మంగళవారం మధ్యాహ్నం రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి విచ్చేసారు. వర్సిటీలో ఐదు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. మంగళవారం మధ్యాహ్నం గం.01.39ని.కు సిరిపురం వద్దనున్న ఫార్మ ఇంక్యుబేషన్, బయో మానిటరింగ్ హబ్- ఎలిమెంట్ కి చేరుకున్నారు. ఎలిమెంట్ భవనాన్ని ప్రారంభించిన అనంతరం అదే వేదిక నుంచి మరో నాలుగు భవనాల శిలాఫలకాల ఆవిష్కరించి ప్రారంభించారు. గత మూడు సంవత్సరాలుగా ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 18 ప్రాజెక్టులు చేపట్టగా, వీటిలో ఐదు ప్రాజెక్ట్లను మంగళవారం ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆరంభించారు. అవి టెక్ స్టార్టప్ ఇంక్యుబేషన్ సెంటర్- ఆ హబ్, ఫార్మ ఇంక్యుబేషన్ - ఎలిమెంట్, ఏయూ డిజిటల్ జోన్ అండ్ స్మార్ట్ క్లాస్ రూమ్స్ కాంప్లెక్స్- అల్గారిథమ్, ఏయూ స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ (ఏయూ సిబ్), ఏయూ అవంతి ఆక్వా కల్చర్ ఇన్నోవేషన్ స్కిల్ హబ్లను ప్రారంభించారు. ఆంధ్ర విశ్వ విద్యాలయంలో యువతను ఆవిష్కర్తలుగా తీర్చిదిద్దడానికి ఉపయుక్తంగా నిలిచే ఈ ఐదు కేంద్రాల ప్రత్యేకతలను, పనితీరు, ప్రగతిని ఏయువిసి ఆచార్య పీవీ జి డి ప్రసాద్ రెడ్డి స్వయంగా ముఖ్యమంత్రి కి వివరించారు. ఎలిమెంట్ భవనంలో ఏర్పాటుచేసిన ఫార్మసీ లేబరేటరీని ముఖ్యమంత్రి పరిశీలించి అక్కడ ఉన్న ఉపకరణాలు పనితీరు తెలుసుకున్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 130 కోట్ల రూపాయల వ్యయంతో విద్యార్థులకు ఉపయుక్తంగా అభివృద్ధి చేసిన భవనాలు ప్రాజెక్టులను ప్రారంభించడం పట్ల ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి, విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజని, ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య కే హేమచంద్ర రెడ్డి, ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జె.స్యామలరావు, ఏయూ రెక్టర్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, అవంతి ఫీడ్స్ అధినేత ఇంద్ర కుమార్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ మల్లికార్జున, జీవి ఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ కె.ఎన్. విశ్వనాధన్, ఏయూసెనేట్ సభ్యులు డాక్టర్ కుమార్ రాజా, ప్రిన్సిపాల్ ఆచార్య వై రాజేంద్రప్రసాద్, కె.శ్రీనివాసరావు, జి.నషి భూషణరావు, ఏ నరసింహారావు, టి. శోభ శ్రీ, ఎస్. కె భట్టి, అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. జేమ్స్ స్టీఫెన్, ఇంక్యుబేషన్ సెంటర్ సీఈవో రవి ఈశ్వరపు, ఆచార్య కృష్ణ మంజరి పవర్, టి.షారోన్ రాజు ఆచార్య ఎన్ఏడి పాల్, ఆచార్య కె. బసవయ్య తదితరులు పాల్గొన్నారు. ఏయు ప్రిన్సిపల్స్, ఇతర అధికారులను ముఖ్యమంత్రి కి వీసి ప్రసాద్ రెడ్డి స్వయంగా పరిచయం చేశారు. ఎలిమెంట్ భవనం బయట పెద్ద సంఖ్యలో విద్యార్థులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. వీరికి ముఖ్యమంత్రి చిరునవ్వుతో అభివాదం చేస్తూ పలకరించారు.

## సాగుచేస్తున్న ప్రతి రైతుకు ఎకరానికి 10వేలు ఇవ్వాలి: సిపిఐ జిల్లా ఇన్‌చార్జి కార్యదర్శి తాతయ్య



గుడివాడ : సాగుచేస్తున్న ప్రతి రైతుకు ఎకరానికి రూ. 10వేలు సాగుసాయం రాష్ట్ర ప్రభుత్వం అందించాలని సిపిఐ జిల్లా ఇన్‌చార్జి కార్యదర్శి టి.తాతయ్య డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో నియోజకవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబు అధ్వర్యంలో ఈ నెల 7న విజయవాడలో జరిగే ఛలో విజయవాడ రైతుల ధర్నా పోస్టర్‌ను అవిష్కరించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి జిల్లా కార్యదర్శి తాతయ్య మాట్లాడుతూ దేశంలో రైతు ఆత్మహత్యలలో మన రాష్ట్రం 3వ స్థానంలో ఉండడం భాదకరమన్నారు. పేదరైతులు, కౌల్‌రైతులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధరలు అశాస్త్రీయంగా ఉండం వల్లే ఉత్పత్తులు అమ్ముకోలేకపోతున్నరన్నారు. ప్రభుత్వ విధానాల కారణంగా రాష్ట్రంలోని ప్రతి రైతు 2,45లక్షల రుణభారంతో ఉన్నారన్నారు. 10 డిమండ్‌లతో ఈ నెల 7వ తేదిన ఛలో విజయవాడలో జరిగే రైతుల ధర్నాను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి చింతలూరి సత్యనారాయణ,సహాయ కార్యదర్శి ఎం.విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి సెమిస్కేల్ వేతనాలు అమలు చేయాలి సిఐటియు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఆగస్టు 1. (ప్రజాపాలన ప్రతినిధి.):మున్సిపల్ కార్మికులందరినీ పరిమినెంటు చేయాలని, సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని, ఇంజనీరింగ్ విభాగం కార్మికులకు స్కిల్ సెమీస్కిల్ వేతనాలను అమలు చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, క్లప్ డ్రైవర్లకు 18500 రూపాయలు వేతనాలు ఇవ్వాలని, రాష్ట్రవ్యాప్తంగా దశల వారి పోరాటంలో భాగంగా ఈరోజు నరసరావుపేట మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్యాలయం తలుపులు వేసి ముట్టడి కార్యక్రమం చేయడం జరిగింది. సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ వర్కర్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అమరారపు సాల్మన్ నర్సరావుపేట మున్సిపల్ అధ్యక్ష, కార్యదర్శులు తాతపూడి మల్లయ్య, పిట్ట ఏసు, వీర కుమార్, కే ప్రసాద్, సాల్మన్, నరసింహారావు, ఇశ్రాయేలు, హుస్సేనమ్మ ,విజయలక్ష్మి, శ్రీను లు నాయకత్వం వహించారు. ఈ ముట్టడి కార్యక్రమానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు విజయకుమార్ సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, వారందరినీ పర్మినెంట్ చేయాలని కార్మికులు అడుగుతున్న కోర్కెలు న్యాయమైనవని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వదిలేసి కార్మికులకు నష్టదాయకమైన ఆప్కాస్ విధానాన్ని కార్మికులపై బలవంతంగా విద్యారని ఇటువంటి దుర్మార్గమైన విధానాలను ప్రభుత్వం ఎడనాడి కార్మికులకు న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. వారి సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సిఐటియు అండదండలుగా ఉంటుందని తెలిపారు. పిడిఎం నాయకులు నల్లపాడు రామారావు, ప్రగతిశీల కార్మిక సమస్య నాయకులు కంభాల ఏడుకొండలు, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి చిరు గూ రి నాగరాజు మాదిగ, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సిలార్ మసూద్ సంఘీభావం తెలియజేశారు.

# పధకాల సేవలందించే ప్రక్రియే జగనన్న సురక్ష: జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు



మచిలీపట్నం కలెక్టరేట్ : ఆగస్ట్ 01, ప్రజాపాలన : పధకాల సేవలందించే ప్రక్రియే జగనన్న సురక్ష కార్యక్రమం అని, కృష్ణా జిల్లావ్యాప్తంగా జగనన్న సురక్ష పలు శిబిరాలలో సుమారు లక్ష మంది ప్రజలు హాజరై ప్రభుత్వ సంక్షేమ పధకాలు 90 శాతం మందికి అందడం పట్ల వారు ఎంతో సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని కలెక్టర్ పి. రాజాబాబు పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్ స్పందన సమావేశపు మందిరంలో మంగళవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. జగనన్న సురక్ష కృష్ణా జిల్లా ప్రగతి నివేదిక ఈ సందర్భంగా ఆయన వివరించారు. సరైన ధృవపత్రాలు లేని కారణంగా, లేక ఇతరత్రా కారణాల వల్ల అక్కడక్కడా పథకాలు పొందకుండా మిగిలిపోయిన వారిని జల్లెడపట్టి వారి వివరాలు సేకరించి వారికి అవసరమైన పథకాలు , సేవలు అందించే కార్యక్రమం నెలరోజుల పాటు కృష్ణాజిల్లాలో చురుగ్గా సాగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి కుల, మత, ప్రాంతీయ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతివారికి సంక్షేమ పధకాల సేవలందించే ప్రక్రియే జగనన్న సురక్ష కార్యక్రమం అని అన్నారు కృష్ణాజిల్లాలోని గ్రామ, పట్టణ ప్రాంతాల్లోని 508 సచివాలయాల్లో నిర్వహించడం జరిగిందని, జిల్లా వ్యాప్తంగా మొత్తం 55 టీములు, 32 మంది ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో 9,566 మంది వాలంటీర్లు జిల్లాలో 6 లక్షల 11 వేల 635 మంది సర్వే చేయవలసిన కుటుంబాలు ఉండగా, సర్వే చేసిన కుటుంబాల సంఖ్య 5 లక్షల 47 వేల 947 మంది కుటుంబాల వద్దకు వాలంటీర్లు స్వయంగా వెళ్లి వివరాలు సేకరించారన్నారు. దీని ప్రకారం సర్వే శాతం 89.59 ఉందని, వాలంటీర్ల సర్వేలో నమోదైన మొత్తం సేవల సంఖ్య 2 లక్షల 30 వేల 900 అని కలెక్టర్ తెలిపారు. అలాగే కృష్ణాజిల్లాలో సచివాలయాలందు నమోదైన టోకెన్ల సంఖ్య 2 లక్షల 57 వేల 931 అని అందులో ఆమోదించబడినవి 2 లక్షల 51 వేల 983 అని కలెక్టర్ తెలిపారు. గతంలో ఏదైనా సర్టిఫికెట్ల కోసం వివిధ శాఖల కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరిగేవారని ఇప్పుడు ఆ పరిస్థితి లేదని ప్రభుత్వమే ఇంటింటికి అధికారులను, వాలంటీర్లను పంపించి ఏ కుటుంబమైనా అర్హత వుండి ఇంకనూ సంక్షేమ పధకాలు పొందని వారిని గుర్తించి వారికి ఉచితంగా 11 ప్రభుత్వ ధరఖాస్తులను నేరుగా అందించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జగనన్న సురక్ష - కృష్ణా జిల్లాలో అందించిన ప్రముఖమైన 20 సేవలు గూర్చి కలెక్టర్ పి. రాజబాబు వివరించారు. ఇంటిగ్రేటెడ్ కుల ధ్రువపత్రాలు 1,19,916, ఆదాయ ధ్రువ పత్రాలు 98,269, ఆధార్ కార్డ్ మొబైల్ నంబర్ అప్డేట్ 15,033, ఇంటిగ్రేటెడ్ సర్టిఫికేట్ యొక్క పునః జారీ 8,140,ఆదాయం సర్టిఫికేట్ పునః జారీ 5,713, రైస్ కార్డ్ నందు సభ్యుని చేర్చుట 1037, కంప్యూటరైజ్డ్ డంగల్ ధ్రువపత్రం 543, కొత్త రైస్ కార్డ్ 437, ఆర్ ఓ ఆర్ 1 బి ధ్రువపత్రం437, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం 412, రైస్ కార్డు విభజించడం 403, వివాహ సందర్భ కారణపు కుటుంబ సభ్యుల విభజన 396, పంట సాగుదారు హక్కుల కార్డు 191, వ్యవసాయ భూములకు నీటి పన్ను చెల్లింపు రెవెన్యూ 74, రైస్ కార్డ్ నందు సభ్యుని తొలగించుట 71, ఒంటరి కుటుంబ సభ్యుల విభజన 62,గ్రామీణ ప్రాంతపు వివాహ ధృవీకరణ పత్రం 50, ఆస్తి ఆదాయపు ధ్రువపత్రం 48, కొత్త వైయస్సార్ ఆరోగ్యశ్రీ కార్డ్ 34,ఓబీసీ ధ్రువపత్రం 29 ఆమోదింపబడినట్లు ఆయన తెలిపారు.జిల్లాలో ఈ కార్యక్రమ నిర్వహణలో పాత్ర వహించిన అధికారులకు, సహకరించిన ప్రజా ప్రతినిధులకు, సచివాలయ స్థాయిలో నిర్వహించిన కార్యక్రమమునకు హాజరైన ప్రజలకు, పత్రికా విలేఖరులు, ప్రింట్ మీడియా ప్రతినిధులకు కృష్ణాజిల్లా యంత్రాంగం తరపున కృతజ్ఞతలు కలెక్టర్ పి. రాజాబాబు తెలిపారు ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు,డిఎల్ డిఓ సుబ్బారావులు పాల్గొన్నారు.

## కార్మిక సంక్షేమ నిధులు ప్రభుత్వం వెంటనే జమ చేయకుంటే ప్రత్యక్ష పోరాటం తప్పదు: బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు



గుడివాడ : భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం నిధులను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిర్వీర్యం చేసి కార్మికులకు మనోవ్యదకు గురిచేయడం జరిగిందని తమ నిధులు వెంటనే ప్రభుత్వం జమ చేయకుంటే కార్మికులు రోడ్డుమీదకు వచ్చి ప్రత్యక్ష పోరాటం చేస్తామాని బిల్డింగ్ యూనియన్ అధ్యక్షుడు రాజులపాటి బాబుజీ, ప్రధాన కార్యదర్శి జేమ్స్‌లు హెచ్చారించారు. మంగళవారం స్థానిక భవన నిర్మాణ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ 2009 సంవత్సరానికి ముందు ఎన్నో వ్యయప్రయాసాలతో రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో భవన నిర్మాణ కార్మిక సంఘం సంఘల కోసం రూ 350 కోట్లు కేటాయించారన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సమయంలో కార్మికులు దాచుకున్న 3వేల కోట్లు, నేటి ప్రభుత్వం చెల్లించవలసిన రూ2కోట్లును జమ చేయకుండ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత మా నిధులను నిర్వీర్యం చేసి తమ నిధులను మళ్ళించచం జరిగిందన్నారు. వెంటనే మ నిధులు జమ చేయాలని లేని పక్షంలో కార్మికలు ప్రభుత్వంపై పత్యక్ష పోరాటాం చేయడం జరుగుతుందని హెచ్చారించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు సత్యనారాయణ, జాంపండు, సీతారామయ్య, శ్రీను, కార్పెంటర్, పంపుల, టెయిల్స్ యూనియన్ అధ్యక్షులు చిన్నా, శ్రీను, వెంకన్న, నాయకులు సత్యం, భైరవ్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల పెంపకంలో దేశానికే ఆంధ్రప్రదేశ్ దిక్సూచి

### రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు మొక్కలు నాటడాన్ని ప్రతీ పౌరుడు తన సామాజిక బాధ్యతగా భావించాలని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 58వ డివిజన్ తోటవారి వీధిలో నగర డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డితో కలిసి మంగళవారం మొక్కలు నాటు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మల్లాది విష్ణు మాట్లాడుతూ మానవాళి మనుగడ పచ్చదనం పరిఢవిల్లితేనే సాధ్యమవుతుందన్న విషయాన్ని బాధ్యతగల పౌరులందరూ గ్రహించాలని కోరారు. ప్రకృతిని ప్రేమించడం, ప్రకృతితో కలిసి జీవించడం ద్వారానే మనిషి మనుగడ సరైన మార్గంలో ముందుకు సాగుతుందన్నారు. మొక్కలు నాటడంతో భారీ ఉష్ణోగ్రతలను నియంత్రించవచ్చని కరోనా కష్టకాలంలో ఆక్సిజన్ ఆవశ్యకత ప్రతిఒక్కరికీ తెలిసి వచ్చిందని మల్లాది విష్ణు పేర్కొన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నియోజకవర్గంలో 10 వేల మొక్కలను నాటేలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు తెలిపారు. రాష్ట్రాన్ని ఆకుపచ్చని ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలన్నది ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంకల్పమని కనుక ప్రతిఒక్కరూ ఉద్యమ స్ఫూర్తిని చాటి జగనన్న పచ్చతోరణం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మొక్క నాటడంతో సరిపెట్టకుండా ట్రీ గార్డులతో ప్రతి ఒక్క మొక్కను సంరక్షించి జీవావరణాన్ని కాపాడాలని కోరారు. మన పెద్దలు మనకు అందించిన స్వచ్ఛమైన పర్యావరణాన్ని, యధావిధిగా మన ముందు తరాలకు అందించేందుకు ప్రతిఒక్కరూ ప్రతిన బూనాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు తోపుల వరలక్ష్మి, శోభన్, శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ యూనివర్సిటీ భూములకు రక్షణ కల్పించండి: ఆర్ పి యస్ యఫ్



కర్నూలు ప్రజపాలన ప్రతినిధి : రాయలసీమ యూనివర్సిటీ భూములకు రక్షణ కల్పించాలని రాయలసీమ పరిరక్షణ సమితి స్టూడెంట్ ఫెడరేషన్ (ఆర్ పి యస్ యఫ్ ) జిల్లా అధ్యక్షులు నాగరాజ్ ప్రభుత్వాన్ని కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోట్ల విలువ చేసే భూములు కబ్జాపాలు చోద్యం చూస్తున్న యూనివర్సిటీఅధికారులు యూనివర్సిటీ పరిధిలోని భూములకు రక్షణ కరువైందని యూనివర్సిటీ భూములు కాపాడాలని అనేక సందర్భాల్లో యూనివర్సిటీ అధికారులకు తెలిపినప్పటికీ బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారని దీనిపై ప్రభుత్వం స్పందించి పసూపల రహదారిలో కల బ్యాంకుకు ఎదురుగా ఉన్న యూనివర్సిటీ భూమిని కాపాడాలని అధికారులను కోరడం జరిగింది. అదే విధంగా యూనివర్సిటీ భూములను సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. యూనివర్సిటీ భూముల కబ్జా విషయంలో యూనివర్సిటీ అధికారుల పాత్ర ఉన్నట్లుందని అందుకే చూసించుడనట్లు వ్యవహారిస్తున్నారని దీనిపై కూడా ప్రభుత్వం దృష్టి సారించాలని లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి యూనివర్సిటీ భూములను కాపాడుకోడానికి ఆర్ పి యస్ యఫ్ గా ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని దీనికి యూనివర్సిటీ అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ విద్యార్థులు సునీల్, తరుణ్, విజయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు...

## 393 రోజులుగా కొనసాగుతున్న అన్నా క్యాంటీన్




జగ్గయ్యపేట ఆగస్టు ఒకటి ప్రజాపాలన ప్రతినిధి ప ట్టణంలోని మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తా తయ్య ఆధ్వర్యంలో గత 393 రోజులుగా అన్న క్యాం టీన్ ను కొనసాగిస్తూ వస్తున్నారు పేదవారికి ఆకలి తీ ర్చే గొప్ప ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ఈ అన్నా క్యాంటీన్ పలువురు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వితరణతో నిర్విరామంగా కొనసాగిస్తున్నారు అదే క్రమంలో మం గళవారం రోజుటిడిపి జాతీయకోశాధికారి, నియోజవర్గ టిడిపి ఇంచార్జ్ శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అ న్నా క్యాంటీన్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ అ న్నదాన కార్యక్రమాన్ని శ్రీరాం చిన్నబాబు,మైనేని రా ధాకృష్ణ, వేదులాపురి సైదా గార్ల ఆధ్వర్యంలో ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో అన్నెపాక దుర్గా మహే శ్వరరావు, నటుకుల రవి, శ్రీకాకుళం హరి, పూర్ణ తది తరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలంటూ సిఐటియు ఆధ్వ ర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా



నందిగామ ఆగస్టు1 ప్రజా పలన ప్రతినిధిరాష్ట్రవ్యా ప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరిం చాలని నందిగామ మున్సిపల్ కార్యాలయం వద్ద ధ ర్నా సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ ధర్నాలో భాగంగా సిఐటియు మండల కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూఆప్కాస్ లో పనిచేస్తున్న కార్మి కులందరినీ పర్మినెంట్ చేయాలన్నారుకార్మికులందరికీ సంక్షేమ పథకాల అమలు చేయాలనిసమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారుకార్మికులందరికీ ప్ర మాద భీమా సౌకర్యం కల్పించాలన్నారుమున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం లేకపోతే ఆగస్టు 7 వ తేదీ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి ఆ తర్వా త ఆగస్టు 15 తర్వాత మున్సిపల్ కార్మికుల రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు దిగుతామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో పట్టణ పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ సయ్యద్ ఖాసిం, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అ ధ్యక్ష కార్యదర్శులు సలికేట్ నరేష్, దసవరపు సైదా ,పుట్ట మాణిక్యం, పుల్లయ్య, సతీష్ , భూషీ శీను ,లా జరు ,బుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కంచల రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ ఆగస్టు 1 ప్రజాపాలన ప్రతినిధి: మండ లం లోని కంచల గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి మొన్న టి భారీ వర్షాలకు, వరదలకు నీటి ఉధృతి పెరగడంతో గండి పడి రోడ్డు తెగిపోయి రాకపోకలకు అంతరా యం కలగడంతో శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు మంగళవారం కంచల రహదా రిని పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మొన్నటి వర్షాలకు, వరదలకు నందిగామ మండలంలో వ్యవసాయ పంటలకు, గ్రామాలకు వెళ్లే రహదారులకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లిందని తెలి పారు. అనుకోని విధంగా వరద నీటి ప్రవాహ ఉధృతి పెరగడంతో కంచల గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి గండిపడి కొట్టుకుపోవడం జరిగిందని, దాంతో రాక పోకలకు తీవ్ర అంతరాయం కలిగి గ్రామస్తులు ఇబ్బం ది పడుతున్న విషయం తెలియగానే ఆర్ అండ్ బి అ ధికారులకు రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ఆదేశిం చడం జరిగిందన్నారు. ఆర్ అండ్ బి అధికారులు కం చల రహదారిని పరిశీలించి, గండిపడి కొట్టుకుపోయి న తూముల ఏర్పాటు, రోడ్డు ఏర్పాటుకు సుమారు రూ. 27 లక్షలు అవుతుందని అంచనాలు రూపొందిం చారని, ఫ్లడ్ డామేజ్ రోడ్స్ ఫండ్స్ నుండి త్వరితగతి న నిధులు మంజూరు చేయించి, రోడ్డు ఏర్పాటు కు చ ర్యలు తీసుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్ర తినిధులు, అధికారులు, వైయస్ఆర్కాంగ్రెస్పార్టీ నాయకులు పాల్గొన్నారు

## పోలేరమ్మ అమ్మవారి పొంగళ్ళు కు హాజరైన ఎమ్మెల్యే బలరామ్



చీరాల,ఆగష్టు 01, ప్రజాపాలన : చీరాల మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు కుమార్తె, గట్టు రా వె న్మా వ ా న రా వు కుమారుడు బాల సుబ్రమణ్యం- ఉమాదేవి లు, శ్రీ పోలేరమ్మ అమ్మ వారికి పొంగళ్ళు చెల్లించిన సందర్భంగా, ఏర్పాటు చేసిన ప్రత్యేక విందు కార్యక్రమానికి, హాజరైన చీరాల శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తిని, మర్యాద పూర్వకంగా సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఆకురాతి పద్మిని, గంజి ప్రసాదు, మాచర్ల ఆంజనేయులు, దామర్ల శ్రీకృష్ణ, బండారు బాలనాగేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు, మునిసిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, డి. ఇ. ఐసయ్య, ఏ. ఇ. లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం బోజనం పెట్టరా ?




అధోని ప్రజపాలన ప్రతినిధి :ఆదోని డివిజన్ లో స్థానిక హాస్టల్స్ లో మెనూ ప్రకారంగా అన్నం పెట్టకుండాగా విద్యార్థులు కడుపులు కలుస్తూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ విద్యార్థుల కడుపులో కొడుతూ మెనూ ప్రకారంగా అన్నం పెట్టకుండా ఉన్న వార్డెన్లపై చర్యలు తీసుకోవాలి. డెమొక్రటిక్ స్టూడెంట్స్ డిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లో ప్రెస్ మీట్ ఇవ్వడం జరిగింది ప్రెస్ మీట్ ను ఉద్దేశించి డిఎస్ఎఫ్ జిల్లా ఉపధ్యక్షుడు ధనాపురం ఉదయ్ డివిజన్ అధ్యక్షుడు హరికృష్ణ మాట్లాడుతూ...... ఆదోని డివిజన్లో ఉన్నటువంటి హాస్టల్స్ లో ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కుతూ మెనూ ప్రకారంగా అన్నం పెట్టకుండా విద్యార్థుల కడుపులు కలుస్తూ ఆలయాపన చేస్తున్నటువంటి వర్కర్స్ అండ్ వార్డెన్లపై చర్యలు తీసుకోవాలి. హాస్టల్ లో ఉన్న సమస్యల ఎక్కడ విద్యార్థులు బయట చెప్తారో అని హస్టల్ విద్యార్థులును వర్కర్స్ తో భయపెడుతూ వర్కర్స్ తల్లిదండ్రులను విద్యార్థులను అసభ్యకరంగా మాట్లాడుతూ హాస్టల్లో పనిచేస్తున్నటువంటి వర్కర్స్ ను అలాగే వార్డెన్లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని లేని వెడల ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాము అని డెమొక్రటిక్ స్టూడెంట్స్ ఫెడిరేషన్ డిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ ఇవ్వడం జరిగింది ఈ సమావేశంలో డిఎస్ఎఫ్ నాయకులు సురేష్ వరుణ్ సాయి విక్రమ్ వాసు హనుమంతురెడీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## కర్నూలు జిల్లా పరిధిలో ఉండే బీఈడీ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి



అధోని ప్రజపాలన ప్రతినిధి :రాయలసీమ పరిరక్షణ స్టూడెంట్ ఫెడరేషన్(:ఆర్ పి యస్ యఫ్ ) ముఖ్య నాయకుల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి అఫ్రీద్, ఉపాధ్యక్షుడు నవీన్ కుమార్ మాట్లాడుతూ రాయలసీమ యూనివర్సిటీ పరిధిలోని ఉండే బీఈడీ కళాశాలలు ప్రధానంగా ఆదోనిలో ఉండే బి. ఈ. డి కళాశాలలు మరియు ఎమ్మిగనూరులో సెయింట్ మదర్ తెరిస్సా బీఈడీ కళాశాల యూనివర్సిటీ నిర్ణయించిన పరీక్ష ఫీజుల కంటే 500 నుండి 1000 రూపాయలు అదనంగా తీసుకుంటున్నారు. ఎటువంటి క్లాసులు నిర్వహించకుండా, బ్లాక్ టీచింగ్ నిర్వహించకుండా వ్యాపార కేంద్రాలుగా దూరవిద్య తరహాలో నడుపుతూ సొమ్ము చేసుకుంటున్నాయి. దీనిపై యూనివర్సిటీ అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందించకపోవడంతో బీఈడీ కళాశాలలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయి. కేవలం వ్యాపార కేంద్రాలుగా వ్యవహరిస్తున్న కళాశాలలో జరుగుతున్న పరిణామాలపై ప్రభుత్వం దృష్టి సారించాలని సంబంధిత కళాశాలల అఫిలేషియన్ ను రద్దు చేయాలని అలాగే ఎన్. సి. టీ. ఈ కు కూడా ఫిర్యాదు చేసినా కూడా పట్టించుకోవడం లేదు అని అన్నారు. క్లాసులు నిర్వహించకుండా సొమ్ము చేసుకుంటున్న ఇలాంటి కళాశాలలపై త్వరలో గవర్నర్ కు వివరిస్తాము అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బీఈడీ కళాశాలలపై చర్యలు తీసుకోకపోతే కళాశాలల ముందు బైటాయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్. పి. ఎస్. ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నవీన్ కుమార్,జిల్లా కార్యదర్శి బాలు,రామలింగ,వినోద్,వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాదులో జరిగే విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి



పల్నాడు జిల్లా .పిడుగురాళ్ల .ఆగస్టు 1,( ప్రజాపాలన ప్రతినిధి): పల్నాడు జిల్లా..గురజాల నియోజకవర్గం..పిడుగురాళ్ల మండలం..హలో మాదిగ చలో హైదరాబాద్ వి శ్వరూప మహాసభను జయప్రదం చేయుటలో భాగంగా రెండోవ మండలాల పర్యటనలో భాగంగా మంగళవారం పిడుగురాళ్ల మండల MRPS,MSP అనుబంధ సంఘాల మండలస్థాయి కార్యకర్తల సమీక్ష సమావేశం పిడుగురాళ్ల టౌన్ లో లితెలుగు బాప్టిస్టలి లిచర్చిలి ఆవరణంలో సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు జలదంకి నరసింగరావు మాదిగమాట్లాడుతూ హైదరాబాదులో జరిగే విశ్వరూప మహాసభకు మాదిగలందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కనుమూరి కోటేశ్వరరావు మాదిగ పల్నాడు జిల్లా కన్వీనర్, సత్యానందం మాదిగ, పల్నాడు జిల్లా సభ్యులు, ఎం ఇ ఎఫ్, అశోక్ మాస్టారు జిల్లా అధ్యక్షులు, దేవరకొండ సుశీల మాదిగ, పల్నాడు జిల్లా మహిళా నాయకత్వం ఇన్చార్జి, మీసాల బాబు మాదిగ,ఎంఎస్పి గురుజాల నియోజకవర్గ ఇన్చార్జి, దాచేపల్లి మండల అధ్యక్షులు, ఎం ఎస్ పి, జెడ్డా బాబు మాదిగ, రామ ఇజ్రాయిల్ మాదిగ, పిడుగురాళ్ల టౌన్ అధ్యక్షులు,ఈ సమావేశంలో మాదిగ ఉద్యోగులు మాదిగ మహిళ నాయకత్వం తదితరులు పాల్గొన్నారు,

## మణిపూర్ రాష్ట్రం లో మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటన పై నిరసనగా క్రైస్తవుల శాంతియుత ర్యాలీ



గోనెగండ్ల ప్రజపాలన ప్రతినిధి : మణిపూర్ రాష్ట్రంలో మహిళలను రోడ్లపై అర్ధ నగ్నంగా తిప్పడం దళిత క్రైస్తవులపై దాడులు వారి యొక్క కర్కషతత్వం దేనికి సంకేతం అని క్రైస్తవులు ర్యాలీలో ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. భరతమాతగా పిలవబడుతున్న భారతదేశం భారతదేశంలో మహిళలను నగ్నంగా ఊరేగించడం భారతమాతకు సిగ్గుచేటు అని హిందువులు మండిపడ్డారు. నేడు పరిపాలించుచున్న ప్రభుత్వాలు అధికారంలో ఉండి భారతమాతను గౌరవించలేని ప్రభుత్వాలు అని హిందువులు నిరసన వ్యక్తపరిచారు. రాబోయే కాలంలో ఇలాంటి దాడులు క్రైస్తవులపైనే కాదు భారతీయ స్త్రీలు అందరు పైన కూడా జరగబోతున్నాయని తెలుసుకోవడానికి ఉదాహరణకు మణిపూర్ లో స్త్రీలను వివస్త్రను చేసి ఊరేగించటమే భారతీయ స్త్రీలపై దాడులు జరుగుతాయి అనడానికి నిదర్శనమని హిందువు సోదరులు అన్నారు. అలాగే ముస్లిం సోదరులు కూడా క్రైస్తవులకు శాంతియుత ర్యాలీలో మద్దతు పలుకుతూ మన భారతదేశం అనేక మతాలతో కూడిన లౌకిక దేశమని అందుకే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు లౌకికత్వంతో కూడిన రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసి భారతీయులందరూ అనేక మతాల సమ్మేళనంతో ఉన్నప్పటికీ సోదర భావంతో భారతీయులందరూ ఒకటిగా ఉండాలని రాజ్యాంగం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రపంచ ప్రజల శాంతిని కోరుకునే క్రైస్తవులపై దాడులు అమానుషమని ముస్లిం సోదరులు నిరసన వ్యక్తం చేశారు. భారత దేశంలో నేడు పరిపాలింపబడుతున్న ప్రజలు ఈ పరిపాలనకు మగ్గి పోతున్నారని అందుకు ప్రధాన కారణం మణిపూర్ లో మహిళలు వివస్త్రలను చేసి ఊరేగించడమే అని ముస్లిం సోదరులు మండిపడ్డారు. రాబోయే ఎన్నికలలో అందరం ఏకమై నోటితోనే ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని క్రైస్తవులు అన్ని మతాల పెద్దలకు చెప్పడం జరిగింది.

## రాష్ట్రంలో బిజెపి బలోపేతం ఖాయం..: బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు వల్లపర్ల



గుడివాడ : నూతనంగా రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలుగా నియమితులైన దగ్గుపాటి పురందేశ్వరి నియమకం వల్ల రాష్ట్రంలో బిజెపి బలోపేతం అవుతుందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు వల్లపర్ల వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం విజయవాడలోని బిజెపి కార్యాలయంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరిని వల్లపర్ల వెంకటేశ్వరావు కలసి పుష్పగుచ్చం అందజేసి, దుశాల్వతో సత్కరించారు.

## మణిపూర్ ఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలి: మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య




జగ్గయ్యపేట ఆగస్టు 1 ప్రజాపాలన ప్రతినిధి: మణి పూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై జరుగుతున్న దాడులకు నిరసనగా జగ్గయ్యపేట నియోజకవర్గ ఐక్య పాస్టర్ ఫె లోషిప్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీని నిర్వహించారు ఈ ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తా తయ్య పాల్గొని వారికి సంఘీంభావం ప్రకటించారు ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూమణిపూర్ రా ష్ట్రంలో జరిగిన సంఘటన మహిళలను వివస్త్రను చే సి వీధులలో ఊరేగించడం బాధాకరం, విచారకరమ న్నారు. సమాజంలో స్త్రీలపై అమర్యాదగా ప్రవర్తించే వారిపై, స్త్రీలపై అత్యాచారాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇటువంటి సంఘటనలు జ రిగినప్పుడు నిందితులు ఎంతటివారైనా కఠినంగా శి క్షించాల్సిన అవసరం ఉందని అన్నారు. మణిపూర్ దుస్సంఘటనకు బాధ్యులపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలను నగ్నంగా వేధించిన వారిపై సుప్రీంకోర్టు సుమోటోగా కేసు నమోదు చే యాలన్నారుఈ కార్యక్రమంలో మాడుగుల సురేష్, గడ్డం హుస్సేన్ (ఏసుబాబు), మారేపల్లి శౌరి, కటికల అనిల్, మల్లెల కొండ, కర్ల జోజి, కావేటి కోటి, యువ రాజ్ తదితరులు పాల్గొన్నారు

## మంచినీటి సరఫరా పునరుద్ధరణ చేసిన సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి



పెనుగంచిప్రోలు ఆగస్టు1 ప్రజా పాలన ప్రతినిధిఇటీ వల కురిసిన భారీ వర్షాలకు, వరదలకు పెనుగంచిప్రో లు రక్షిత మంచినీటి సరఫరా పథకాలకు తీవ్రమైన ఆటంకం కలిగింది. ఉ ధృతంగా పొంగిపొరలిన మున్నే రు ఉపనది ప్రవాహానికి గ్రామ ప్రజలకు నీరు అందించే రెండు రక్షిత మంచినీటి పథకాలు తీవ్రంగా దెబ్బతి న్నాయి. స్థానిక శాసనసభ్యులు సామినేని ఉదయ భాను సూచనల మేరకు సర్పంచ్ పద్మ కుమారి ఆర్డబ్ల్యూఎస్ డి ఈ రవికుమార్ కు ఈ విషయమై వివరిం చారు. డి ఈ రవికుమార్ సర్పంచ్ పద్మ కుమారి, గ్రా మపంచాయతీ కార్యదర్శి శ్యామ్ కుమార్, వైసీపీ సీ నియర్ నాయకులు వేల్పుల రవికుమార్ లు ప్రత్యేక మైన దృష్టి పెట్టి గ్రామపంచాయతీ సిబ్బందిని, వాటర్ వర్క్స్ సిబ్బందిని రంగంలోకి దింపి ప్రవహిస్తున్న ము న్నేరు నది లో తెగిపోయిన పైపులను మరలా అతికిం చి సోమవారము అర్ధరాత్రి దాటిన తర్వాత పునరుద్ధ రించడం జరిగిందిరాత్రింబవాళ్లు కష్టపడి మంచినీటి సరఫరా పథకాన్ని పునరుద్ధరించడం జరిగింది గత నాలుగు రోజులుగా ప్రజలు త్రాగునీటి కోసం ఇబ్బంది పడకుండా సర్పంచి పద్మ కుమారి ట్యాంకర్ల ద్వారా ప్రజలకు మంచినీరు అందించడం జరిగింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా 20 వేల జనాభాకు వందలాది ట్రిప్పులు ట్యాంకర్లతో ప్రజలకు మంచినీరు అందించ డం పట్ల గ్రామ ప్రజలు రాజకీయాలకతీతంగా అభినం దిస్తున్నారు. ఈ సందర్భంగా పద్మ కుమారి మాట్లాడు తూ స్థానిక శాసనసభ్యులు ఉదయభాను అందిస్తున్న సహకారంతో, ఆర్ డబ్ల్యు ఎస్ .డి ఈ రవి కుమార్ సహకారంతో కార్యదర్శి శ్యామ్ కుమార్ గ్రామపంచా యతీ వాటర్ వర్క్స్ సిబ్బంది నిరంతరం కష్టపడి పని చేయడం వల్ల వెంటనే నీటి సరఫరా పునరుద్ధరించగ లిగామని చెప్పారు. విపత్కర పరిస్థితుల్లో తమకు స హకరించిన ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## దొంగ ఓట్లు తొలిగించాలని ఆర్.డి.ఓ.కి, టిడిపి ఇంచార్జి వినతి



చీరాల, ఆగష్టు 01, ప్రజాపాలన : అక్రమంగా అధికారంలోకి రావాలనే అత్యుత్సాహంతో చేర్చిన దొంగ ఓట్లను తొలిగించి, ఓటర్ లిస్ట్ ను సరిచేయాలని, తెలుగుదేశం పార్టీ చీరాల నియోజకవర్గ ఇంచార్జ యం. యం. కొండయ్య, ఆర్డీవో సరోజినీ ని కలిసి, వినతి పత్రం అందిం చారు. ఓటర్ వెరిఫికేషన్ కు సంబంధించిన పలు అంశాలు, కొన్ని పోలింగ్ బూత్ పరిధిలలో, అవకతవకలు ఉండటంపై చర్చించారు. జీరో డోర్ నెంబర్లు, డూప్లికేట్ ఓట్స్, ఒక ఏరియా ఓట్లు, మరొక ఏరియా బూత్ ల్లో ఉండటంపై ఆధారాలతో సహా, ఓటర్ లిస్ట్ వివరాలను సమ ర్పించారు. వాటిని సరిచేయాలని ఆర్డీవోని కోరారు. తొలుత టిడిపి ఇంచార్జి కొండయ్య ఆర్ డి ఓ సరోజిని కి, మర్యాద పూర్వకంగా పుష్పగు చ్ఛం అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# తెర వెనుక త్రివిక్రమ్.. ఎందుకలా..



తమిళ సినిమా వినోదయ సీతం కోలీవుడ్ ఆడియన్స్ ని మెప్పించగా ఆ సినిమా ను తెలుగు ఆడియన్స్ ముందుకు తీసుకురావాలని ప్లాన్ చేశారు త్రివిక్రమ్. అక్కడ నటించి డైరెక్ట్ చేసిన సముద్రఖని ని తీసుకొచ్చి ఇక్కడ కేవలం డైరెక్షన్ చేయించి తెర వెనుక కథ మొత్తం నడిపించాడు త్రివిక్రమ్. అక్కడ వినోదయ సీతం ని ఇక్కడ బ్రో గా మార్చింది ఆయనే. ప్రాజెక్ట్ లోకి పవన్ కళ్యాణ్ ని తీసుకొచ్చి సినిమా రేంజ్ పెంచారు. త్రివిక్రమ్ మాట చెప్పాడనే పవన్ ఈ సినిమా కు ఓకే చెప్పారు. తన బిజీ షెడ్యూల్ లో బ్రో కోసం కేవలం 25 రోజులు మాత్రమే కేటాయించాడు. బ్రో సినిమా సాయి ధరం తేజ్ కూడా నటించాడు. ఈ సినిమా తన రియల్ లైఫ్ ఇన్సిడెంట్ కి చాలా దగ్గరగా ఉందని అనిపిస్తుంది. రెండేళ్ల క్రితం సాయి తేజ్ యాక్సిడెంట్.. దాదాపు 3 నెలల పాటు కోమాలో ఉండటం తెలిసిందే. సాయి తేజ్ కోసమే ఈ సినిమా చేసినట్టు అనిపి స్తుంది. బ్రో సినిమా విషయంలో త్రివిక్రమ్ కాంట్రిబ్యూషన్ ఎంత అన్నది సినిమా చూసిన ప్రతి ఒక్కరికి తెలుస్తుంది. అయితే ఈ సినిమా కు కథ అనువాదంతో పాటుగా పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ కోరుకునే అంశాలన్నిటినీ పొందుపరిచి మెప్పించాడు. బ్రో సినిమా కు త్రివిక్రమ్ తెర వెనుక చేసిన కష్టం అంతా తెర మీద కనిపిస్తుంది. అయితే పవన్ సాంగ్స్ అన్నిటినీ కలిపి కొట్టాడన్న టాక్ వినిపిస్తున్నా అది ఫ్యాన్స్ కి ఫుల్ ఫీస్ట్ అందిస్తుంది. అయితే త్రివిక్రమ్ ఇంత కష్టపడినా సరే సినిమా ప్రమోషన్స్ లో ఇన్వాల్వ్ అవలేదు. బ్రో ప్రీ రిలీజ్ ఈవెంట్ లో త్రివిక్రమ్ కనిపించలేదు. సరే అప్పుడు బిజీ ఏమో అనుకున్నా సినిమా రిలీజ్ తర్వాత సక్సెస్ మీట్ లో కూడా త్రివిక్రమ్ తనకు సంబంధం లేదు అన్నట్టు ఉన్నాడు. తెర వెనుక మొత్తం సినిమా నడిపించిన త్రివిక్రమ్ ఇలా ఎందుకు చేశాడు అన్నది ఎవరికి అర్థం కాలేదు. ఓ పక్క మహేష్ గుంటూరు కారం సినిమా కోసం త్రివిక్రమ్ పనిచేస్తున్నాడు. బ్రో సినిమా కోసం త్రివిక్రమ్ కూడా పవన్ లానే పార్ట్ టైం వర్క్ చేశాడు. అదీగాక సముద్రఖనితో ఉన్న ర్యాపో వల్ల త్రివిక్రమ్ తెర మీదకు వస్తే క్రెడిట్ అంతా తనకే వస్తుందని ముందు సముద్రఖని ని ఉంచి త్రివిక్రమ్ మిగతా అంతా నడిపించాడని అనిపిస్తుంది. బ్రో విషయంలో త్రివిక్రమ్ క్రెడిట్ తీసుకోకపోవడం వెనుక రీజన్స్ ఏంటన్నది తెలియదు కానీ త్రివిక్రమ్ కాంట్రిబ్యూషన్ ని ఫ్యాన్స్ గుర్తిస్తున్నారు.

# 200 డేస్ రన్ ని కంప్లీట్ చేసుకున్న సంక్రాంతి సినిమాలు.!




మన టాలీవుడ్ సినిమా దగ్గర దిగ్గజ నటులు అయినటువంటి సీనియర్ స్టార్ హీరోస్ లో లెజెండరీ హీరో మెగాస్టార్ చిరంజీవి అలాగే నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ లు కూడా ఒకరు. మరి చాలా కాలం తర్వాత ఈ ఇద్దరి మధ్య టాలీవుడ్ లో ఒకే టైం లో భారీ క్లాష్ బాక్సాఫీస్ దగ్గర వచ్చింది. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా వచ్చిన తమ ఇద్దరి చిత్రాలు "వాల్తేరు వీరయ్య" అలాగే "వీరసింహా రెడ్డి" చిత్రాలు రెండూ కూడా ఒకే ప్రొడక్షన్స్ హౌస్ నుంచి వచ్చి సెన్సేషనల్ హిట్ అయ్యాయి. అంతే కాకుండా ఈ రెండు చిత్రాలు కూడా భారీ వసూళ్లు రాబట్టి ఇద్దరు హీరోల కెరీర్ లోనే బిగ్గెస్ట్ హిట్స్ లో ఒకటిగా నిలిచాయి. అయితే ఇంట్రెస్టింగ్ గా ఇప్పుడు ఈ రెండు చిత్రాలు కూడా ఇప్పుడు 200 రోజుల భారీ రన్ ని కంప్లీట్ చేసుకోవడం విశేషం. గడిచిన ఈ రెండు మూడు రోజుల్లో అయితే ఈ రెండు చిత్రాలు కూడా ఒకదాని తర్వాత ఒకటి 200 డేస్ రన్ ని తెలుగు స్టేట్స్ లో కంప్లీట్ చేసుకున్నాయి. మరి వీరసింహా రెడ్డి చిత్రం ఆళ్లూరులో ఈ సెన్సేషనల్ రన్ ని కంప్లీట్ చేసుకోగా వాల్తేరు వీరయ్య అవనిగడ్డలో కంప్లీట్ చేసుకుంది.

# ఆదిపురుష్", "బ్రో" కి ఒకేలా..




లేటెస్ట్ గా టాలీవుడ్ సినిమా దగ్గర రిలీజ్ కి వచ్చిన మరో అవైటెడ్ చిత్రం "బ్రో". మరి యంగ్ హీరో సాయి ధరమ్ తేజ్ హీరోగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ముఖ్య పాత్రలో నటించిన ఈ చిత్రం అయితే మంచి ఓపెనింగ్స్ అందుకొని ఇంప్రెస్ చేసింది. అయితే ఈ ఏడాదిలో వచ్చిన చిత్రాల్లో మొదటి నెల నుంచే పలు భారీ చిత్రాలు స్టార్ట్ కాగా వీటి తర్వాత మళ్ళీ మన స్టార్ హీరోల చిత్రాలు పెద్దగా ఏవీ రాలేదు. ఇక మళ్ళీ ఫైనల్ గా జూన్ లో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ "ఆదిపురుష్" వరకు ఆగాల్సి వచ్చింది. దీనితో మళ్ళీ తెలుగు రాష్ట్రాల్లో థియేటర్స్ లో భారీ పండుగ లాంటి వాతావరణం మొదలు కాగా మళ్ళీ దాని తర్వాత అయితే వచ్చిన మరో స్టార్ హీరో చిత్రమే "బ్రో". అయితే ఇంట్రెస్టింగ్ గా ఈ చిత్రాలు రెండూ కూడా మిక్స్ టాక్ లోనే మొదలయ్యాయి. అలాగే మొదటి మూడు రోజులు కూడా ఈ రెండు చిత్రాలకి ఇంప్రెసివ్ వసూళ్లే నమోదు అయ్యాయి. కానీ వీక్ డే లోకి వచ్చేసరికి అనూహ్యంగా ఈ పెద్ద చిత్రాలు రెండిటికీ సేమ్ రిజల్ట్ దక్కినట్టుగా ట్రేడ్ సర్కిల్స్ చెప్తున్నాయి. అయితే సోమవారం తెలుగు రాష్ట్రాల్లో భారీ డ్రాప్ ని అప్పుడు "ఆదిపురుష్" చూడగా ఇప్పుడు "బ్రో" కి కూడా సుమారు ఇదే రిజల్ట్ రావడం యదృచికం. అంతే కాకుండా తెలుగు స్టేట్స్ లో ఆదిపురుష్ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వారే డిస్ట్రిబ్యూట్ చేయగా బ్రో చిత్రాన్ని నిర్మాణం వహించింది కూడా వారే. అయితే బ్రో బిజినెస్ కి సంబంధించి ఎక్కడా అధికారిక లెక్కలు లేవు కాబట్టి తెలుగు స్టేట్స్ లో ఎక్కడ ఆగింది వసూళ్లు ఎంత రాబట్టింది అనేవి మాత్రం సస్పెన్స్ అని చెప్పాలి.

# నాగ చైతన్య నెక్స్ట్ బిగ్ టార్గెట్..!



అక్కినేని హీరో నాగ చైతన్య కస్టడీ అంటూ రీసెంట్ గా ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. తమిళ దర్శకుడు వెంకట్ ప్రభు డైరెక్ట్ చేసిన ఈ సినిమా తెలుగు, తమిళ బైలింగ్వెల్ మూవీగా రిలీజైంది. అయితే తమిళంలో పర్వాలేదు అనిపించుకున్న ఈ సినిమా తెలుగులో మాత్రం సక్సెస్ కాలేదు. ఇక ఈ సినిమా తర్వాత చందు మొండేటితో భారీ సినిమా ప్లాన్ చేశాడు నాగ చైతన్య. గీతా ఆర్ట్స్ 2 బ్యానర్ లో బన్నీ వాసు ఈ సినిమా నిర్మిస్తున్నారు. కార్తికేయ 2 తో పాన్ ఇండియా లెవెల్ లో హిట్ అందుకున్న చందు మొండేటి నాగ చైతన్యతో కూడా పీరియాడికల్ మూవీ ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమా కథ కథనాలు చాలా ప్రత్యేకంగా ఉంటాయని అంటున్నారు. సినిమాలో నాగ చైతన్య పాత్ర కూడా కొత్తగా ఉండబోతుందని తెలుస్తుంది. బన్నీ వాసు నిర్మిస్తున్న ఈ సినిమా గీతా ఆర్ట్స్ 2లో నిర్మించే పెద్ద బడ్జెట్ సినిమా అవుతుందని అంటున్నారు. నాగ చైతన్య చందు మొండేటి ఈ సినిమా విషయంలో పర్ఫెక్ట్ ప్లానింగ్ తో ఉన్నారని తెలుస్తుంది. ఈ సినిమాతో చైతు భారీ టార్గెట్ ఫిక్స్ చేసుకున్నారని తెలుస్తుంది. ఈమధ్య కాలంలో సినిమాలు అన్నీ కాన్సెప్ట్ బేస్డ్ గా వర్క్ అవుట్ అవుతున్నాయి. కంటెంట్ బాగుంది అంటే సినిమా బడ్జెట్ తో సంబంధం లేకుండా వసూళ్ల పరంపర కొనసాగిస్తున్నాయి. 20 కోట్లు బడ్జెట్ తో వచ్చిన సినిమాలు కూడా 100 కోట్లు కలెక్ట్ చేస్తున్నాయి. నాగ చైతన్య కూడా చందు మొండేటి తో చేస్తున్న సినిమాతో 100 కోట్ల దాకా టార్గెట్ పెట్టుకున్నాడట. ఎలాగు కార్తికేయ 2 తో చందు పాన్ ఇండియా డైరెక్టర్ గా మార్క్ చూపించాడు కాబట్టి ఈ సినిమాతో చైతన్య కూడా పాన్ ఇండియా అటెంప్ట్ చేయాలని చూస్తున్నాడట గీతా ఆర్ట్స్ ప్లాన్ అంటే లెక్కలు అన్నీ పర్ఫెక్ట్ గా ఉంటాయి. నాగ చైతన్య, చందు మొండేటి సినిమా త్వరలోనే సెట్స్ మీదకు వెళ్లబోతుందని తెలుస్తుంది. ప్రస్తుతం సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతుంది. సినిమా మిగతా కాస్టింగ్ ఎవరన్నది బయటకు రావాల్సి ఉంది. నాగ చైతన్య ఈ సినిమా కో సం భారీ వర్క్ అవుట్స్ చేస్తున్నట్టు తెలుస్తుంది. ఈ సినిమా కోసం చందు ప్లానింగ్ కూడా ఓ రేంజ్ లో ఉండబోతుందని అర్థమవుతుంది.

# మరో ఇంట్రెస్టింగ్ థ్రిల్లర్ తో అశ్విన్ బాబు లేటెస్ట్ చిత్రం.!





మన టాలీవుడ్ లో గడిచిన కొన్నేళ్లలో స్టార్ట్ అయ్యిన క్రైమ్ థ్రిల్లర్ చిత్రాల బ్యాక్ డ్రాప్ లో వాటి అన్నిటికీ కాస్త డిఫరెంట్ గా సాలిడ్ కాన్సెప్ట్ తో వచ్చిన లేటెస్ట్ చిత్రమే "హిడింబ". మరి యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో అశ్విన్ బాబు నటించిన ఈ చిత్రాన్ని అనీ కన్నెగంటి తెరకెక్కించాడు. మరి అశ్విన్ బాబు కెరీర్ లోనే బెస్ట్ ఛాయిస్ గా నిలిచిన ఈ చిత్రం అయితే మంచి వసూళ్లు కూడా అందుకుంది. ఇక ఈ చిత్రం తర్వాత లేటెస్ట్ గా అశ్విన్ బాబు మరో ఇంట్రెస్టింగ్ థ్రిల్లర్ ను అనౌన్స్ చేసాడు. మరి ఈరోజు అశ్విన్ బాబు బర్త్ డే కానుకగా అయితే మేకర్స్ అనౌన్స్ చేశారు. అయితే ఇది ఓ మెడికో థ్రిల్లర్ గా చెప్తున్నారు. "వచ్చిన వాడు గౌతమ్" అంటూ రిలీజ్ చేసిన ఇంట్రెస్టింగ్ లుక్ పోస్టర్ కూడా ఆసక్తిగా ఉంది. ఇక ఈ చిత్రాన్ని మామిడాల ఎం ఆర్ రామకృష్ణ దర్శకత్వం వహించనుండగా గౌర హరి సంగీతం అందిస్తున్నాడు అలాగే షణ్ముఖ పిక్చర్స్ బ్యానర్ పై ఆలూరి సురేష్ నిర్మాణం వహిస్తున్నారు. ఇక హీరోయిన్ ఇతర క్యాస్టింగ్ వివరాలు మేకర్స్ త్వరలోనే రిలీజ్ చేయనున్నారు.

# వరుణ్-లావణ్య పెళ్లి.. పెద్ద ప్లానే వేశారుగా!



మెగా ఫ్యామిలీ నుంచి వచ్చి క్రేజ్ సంపాదించుకున్న హీరోల్లో వరుణ్ తేజ్ ఒకరు. ముకుంద సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన ఆయన డిఫరెంట్ స్టోరీస్‌ను సెలెక్ట్ చేసుకుంటూ కెరీర్‌లో మందుకెళు తున్నారు. కంచె, లోఫర్, మిస్టర్, ఫిదా, తొలి ప్రేమ, అంతరిక్షం 9000 కఎంపీహెచ్, ఎఫ్ 2, గద్దల కొండ గణేష్, ఘని, ఎఫ్ 3 చిత్రాల్లో నటించి ఆకట్టుకున్నారు. అయితే వీటిలో మిస్టర్, అంతరిక్షం సినిమా షూటింగ్ సమయం లో ఆయన హీరోయిన్ లావణ్య త్రిపాఠితో ప్రేమలో పడ్డారు. సోషల్‌మీడియా అంతా హాట్ టాపిక్‌గా మారారు. ఈ తర్వాత తమ బంధాన్ని అధికారికంగా ప్రకటిస్తూ.. జూన్ 9న శుక్రవారం సాయంత్రం హైదరాబాద్‌లోని నాగబాబు నివాసం లో మెగాస్టార్ చిరంజీవి–సురేఖ దంపతుల సమక్షంలో వరుణ్ తేజ్–లావణ్య త్రిపాఠి నిశ్చితార్థం గ్రాండ్‌గా జరిగింది. కానీ పెళ్లి డేట్ మాత్రం ప్రకటించలేదు. దీంతో వీరి పెళ్లి ఎక్కడ జరుగుతుందా ఎలా చేసుకుంటారు వంటి విషయాలు అభిమానుల్లో ఆసక్తిరంగా మారింది. అయితే వీరి పెళ్లి ఇటలీ లో జరగనుందని గత కొద్ది రోజులుగా ప్రచారం సాగుతోంది. మిస్టర్ సినిమా షూటింగ్ కోసం ఇటలీ వెళ్లిన వరుణ్, లావణ్య అక్కడే స్నేహితులుగా మారారని తెలిసింది. అది కాస్తా ఆ తర్వాత ప్రేమగా మారింది. కాబట్టి .. ఈ జంట కలిసి చోటే పెళ్లి చేసుకోవాలని డిసైడ్ అయ్యారట. ప్రస్తుతం వేడుక కు సంబంధించిన పనులు శరవేగంగా జరుగుతున్నాయట. ఫెయిరీ స్టైల్‌లో ఈ జంట వివాహం చేసుకోనున్నారట. అంటే రాజరిక పెళ్లిల తరహాలో ఈ వివాహం జరగనుందని అర్థం. రస్టిక్ వెన్యూలో నిర్వహించనున్నారట. అలాగే ఈ వేడుక కేవలం కుటుంబ సభ్యులు, బంధువల, అత్యంత దగ్గర సన్నిహితుల సమక్షంలోనే జరగనుందని తెలిసింది. 50 మంది గెస్ట్‌లనే ఆహ్వానించనున్నారట. పెళ్లి అయిపోయాక హైదరాబాద్‌లో గ్రాండ్‌గా రిసెప్షన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నారట. ఈ ఈవెంట్‌కు స్నేహితులతో పాటు సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు, రాజకీయల ప్రముఖుల ను ప్రత్యేకంగా ఇన్వైట్ చేయనున్నారని తెలిసింది. ప్రస్తుతం ఈ విషయం సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతోంది.



Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.